రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



## నేడు ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి మంత్రులు రాక

**-రూ.68.21కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు**

**-ఉదయం 11గంటలకు కల్లెం జంగారెడ్డి గార్డెన్స్‌లో సభ**

**ఇబ్రహీంపట్నం, అగస్టు 16, ప్రభాతవార్త:**

నేడు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు,విద్యా ఖాఖ మంత్రి సబితా రెడ్డిలు పర్యటించనున్నారు.సుమారు రూ.68.21కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభోత్స వాలు,శంకుస్థాపనలు చేయానున్నారు.ముందుగా నియోజకవర్గంలోని అబ్దుల్లాపూర్మెట్‌లో రామోజి ఫౌండేషన్ అద్వర్యంలో నిర్మించిన తహసీల్ధార్ కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు.లష్కర్‌గూడ వద్ద రూ.5.5కోట్ల వ్యాయంతో నిర్మించనున్న హైలెవల్ బ్రిడ్జికి శంకుస్థాపన చేయనున్నారు.తుర్కయాంజాల్ మున్సిపాలిటీలోని కమ్మగూడలో రూ.8కోట్ల వ్యాయంతో నిర్మించి ఓహెచ్‌ఎస్‌ఆర్ ప్రారంభించనున్నారు.తుర్కయాంజాల్ ఇంజాపూర్ మధ్యన రూ.3కోట్ల వ్యాయంతో హైలెవల్ బ్రిడ్జి,సాగర్ హైవే నుండి నాదర్‌గుల్ రోడ్డు విస్థరణ రూ.16కోట్లతో వ్యాయంతో చేపట్టిన పనులకు శంకుస్థాపన చేయనున్నారు.అనంతరం బొంగుళూర్ పరిధిలోని కల్లెం జంగారెడ్డి ఫంక్షన్ హాల్‌ల్లో సభ నిర్వహించనున్నారు. ఇబ్రహీంపట్నం శేరిగూడలో బస్తీ దావకానను ప్రారంభించనున్నారు.సాగర్ రోడ్డు నుండి బిడిఎల్, ఇండ్రస్ట్రియల్ పార్కు వరకు రూ.13.86కోట్లతో నిర్మించిన రోడ్డు,రూ.6.35కోట్లతో నిర్మించిన ట్రైబల్ వెలిఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల,కళాశాల భవనాన్ని ప్రారంభించనున్నారు.రూ.5కోట్ల వ్యాయంతో నిర్మించనున్న ట్రైబల్ వెలిఫేర్ డార్మెట్రికి శంకుస్థాపన చేయనున్నారు.ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌ను మంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు.రూ.20కోట్ల వ్యాయంతో రామోజి ఫౌండేషన్ అధ్వర్యంలో నిర్మించిన ఆర్‌డిఓ కార్యాలయాన్ని,ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో టియుఎఫ్‌ఐడిసి నిధులనుండి మంజూరై అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయానున్నారు.యాచారం డిఎంఎఫ్‌టి నిధులు రూ.15కోట్ల వ్యాయంతో నూతన హంగులతో నిర్మించనున్న ప్రభుత్వ అసుపత్రికి శంకుస్థాపన చేయనున్నారు.దీంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో భారీ స్థాయిలో జరగనున్న అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొనడంతో అధికార యంత్రాంగం ఏర్పాట్లల్లో నిమగ్నమయ్యారు.మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పార్టీ నాయకులకు,కార్యకర్తలకు పిలుపునాచ్చారు.

## కొత్తూర్‌లో గంజాయి స్వాధీనం



నింధితుల వివరాలను మీడియాకు తెలుపుతున్న పోలీసులు

**కొత్తూర్, ఆగస్టు 16. ప్రభాతవార్త :**

కొత్తూర్ మండల పరిధిలోని తీగాపూర్ గ్రామంలో గల కేశ్రీ మెటలర్జైస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో కొందరు లేబర్ గంజాయి అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు కొత్తూర్ ఎస్సై జి.శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది కలిసి ఆ పరిశ్రమకు వెళ్లి తనిఖీలు నిర్వహించగా దాదాపు రెండు కిలోల గంజాయిని స్వాదీనం చేసుకోవడంతో పాటు ముగ్గురు నింధితులను కూడా అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... తమకు అందిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా కేశ్రీ మెటలర్జైస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమకి వెళ్లి తనిఖీలు నిర్వహించగా అక్కడ గంజాయి విక్రయాలు చేపడుతున్న మనోజ్‌కుమార్ మహంకూడ తండ్రి సురేంద్రగౌడ్, శివ ప్రధాన్ తండ్రి సహదేవ ప్రధాన్‌తో పాటు మహావీర్ స్టీల్ కంపెనీలో పనిచేసే సంజిత్ దండాపత్ తండ్రి అభినవ్ దండాపత అనే నలుగురు వ్యక్తుల దగ్గ్గర దాదాపు 50వేల విలువైన రెండు కిలోల గంజాయి పట్టుబడడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. వారి వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్‌ను స్వాదీనం చేసుకున్నారు. విచారణలో ఒరిస్సా రాష్ట్రం నుంచి ఆనంద్ అనే వ్యక్తి కొత్తూర్‌కు వచ్చి వారికి గంజాయిని అందజేస్తాడని ఆ గంజాయిని ఇక్కడ పరిశ్రమలో పనిచేసే లేబర్‌లకు అమ్ముతున్నట్టు ఒప్పుకున్నారు. పట్టుబడ్డ గంజాయిని పంచుల సమక్షంలో స్వాదీనం చేసుకుని నింధితులపై కేసులు నమోదు చేసి వారిని జ్యూడిషల్ రిమాండ్‌కు పంపించడం జరిగిందన్నారు. కొత్తూర్ పోలీస్ ఇన్స్పెక్టర్ కె.శంకర్‌రెడ్డి తెలిపారు. సందర్భంగా ఆయన కొత్తూర్ మండలంలో గల పరిశ్రమల యాజమాన్యాలకు, కొత్తూర్ మండల ప్రజలకు మాదకద్రవ్యాల విక్రయానికి సంబంధించి ఎక్కడైనా ఎవరి దగ్గ్గరైనా ఏ విధమైన సమాచారం ఉన్న ఏ విధమై న అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు తెలియజేసి సహకరించవలని విజ్ఞప్తి చేశారు.

## ఆర్టీసి బస్సు ఢీ... యువకుడు మృతి

**కందుకూర్, అగస్టు 16, ప్రభాతవార్త:**

ఆర్టీసి బస్సు డీకొని యువకుడు మృతి చెందిన ఘటన కందుకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళ వారం రాత్రి 10:30గంటలకు చోటు చేసుకుంది.పోలీసులు,స్థానికుల కథనం ప్రకారం..ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం,కాకరియా,కోవాజ్‌పూల్‌కు చెందిన చమన్ సింగ్(20) కుందుకూరులోని బాలాజి బేకరీలో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.15తేది రాత్రి పనులు ముగించుకొని హోటల్లో భోజనం చేసి మిత్రులతో కలిసి వెళ్తుండగా కందుకూర్ సర్కిల్‌లో శ్రీశైలం నుండి హైదరాబాద్ వైపు వెళ్లున్న ఆర్టీసి బస్సు వేగంగా వచ్చి డీ కొట్టింది.తీవ్రమైన గాయలు కావడంతో వెంటనే అంబులెన్స్‌లో ఉస్మానియా అసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు.పోలీసులు కేసు పమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రవన్ తెలిపారు

# సొంతగూటికి చేరనున్న ఏసీఆర్

**-త్వరలో కాంగ్రెస్‌లో కి మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్**

**-జహీరాబాద్ నుంచి అసెంబ్లీ బరిలో**

**-ఏసీఆర్‌కు పుట్టినూరు కలిసొచ్చేనా...?**



మాజీ మంత్రులు ప్రసాద్‌కుమార్, చంద్రశేఖర్‌లకు కరచాలనం చేయించి సయోధ్య కుదిర్చిన రేవంత్‌రెడ్డి

**వికారాబాద్,ఆగష్టు 16, ప్రభాతవార్త:**

రాజకీయ దురంధరుడు మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ సొంతగూటికి..సొంతూరికి చేరుకోనున్నారు. 5 పర్యాయాలు వికారాబాద్ ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రి గా పదవులు చేపట్టారు. దాదాపు 25 సంవత్సరాల పాటు వికారాబాద్ ఎమ్మెల్యేగా కొనసాగారు. నియోజకవర్గ ప్రజలు చంద్రశేఖర్‌ను రాజకీయంగా ఆదరించినందుకు..వికారాబాద్ నియోజకవర్గాన్ని అదే స్థాయిలో అభివృద్ధి పరిచారు డాక్టర్ ఏ.చంద్రశేఖర్. వికారాబాద్-హైదరాబాద్ ప్రధాన రహదారి పై రైల్వే ఓవర్ బ్రిడ్జీ నిర్మాణం, వికారాబాద్ పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి, శ్రీ అనంత పద్మనాభ ఎయిడెడ్ కళాశాల, మర్పల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏరియా ఆసుపత్రి ఇలా చెప్పుకొంటే పోతే పలు అభివృద్ధి కార్యక్రమాలు చంద్రశేఖర్ హయాంలో చేపట్టారనేది అందరూ ఒప్పుకోవాల్సి న నిజం. తెలంగాణ మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న సమయంలో 2008 సంవత్సరంలో మంత్రి పదవికి సైతం చంద్రశేఖర్ రాజీనామ చేసి ఉద్యమ బాట పట్టారు. నాటి ఉద్యమ సారథి, టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అత్యంత సన్నిహితులు కావడంతో మంత్రి పదవిని తృణ ప్రాయంగా భావించి ఉద్యమంలో కీలక భూమికను పోషించారు. తెలంగాణ సిద్ధించిన తర్వాత 2014 లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో వికారాబాద్ నుంచి ఎమ్మెల్యే టిక్కెట్టు కాంగ్రెస్ పార్టీ నుంచి ఇవ్వకపోవడంతో 2018 లో ఆల్ ఇండియా ఫార్వాడ్ బ్లాక్ పార్టీలో చేరి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవి చూశారు. తదనంతరం బీజేపీ పార్టీలో చేరారు. రాజకీయ అనుభవజ్ఞుడు కావడంతో అప్పటి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఇతర జాతీయ నాయకులతో సత్సంబంధాలు మెరుగు పరుచుకున్నారు. పార్టీ కోసం ఎంత పని చేసినా..పార్టీ అధిష్టానం తనను గుర్తించడం లేదని భావించి పార్టీ మారనున్నట్లు తెలిసింది. దీనిలో భాగంగా ప్రస్తుత బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి కి రాజీనామ లేఖను పంపినట్లు తెలిసింది. ఈ మధ్యనే టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ నగరంలోని చంద్రశేఖర్ నివాసానికి వెళ్లి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు చంద్రశేఖర్ బహిరంగంగా ప్రకటించారు.

**పుట్టినూరు సెంటిమెంటు కలిసొచ్చేనా..?**

మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ వికారాబాద్ ఎమ్మెల్యేగా 5 సార్లు గెలుపొందారు. రెండు సార్లు మంత్రి పదవి సైతం చేపట్టారు. అతని స్వగ్రామం జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండలం రాజనెల్లి గ్రామం. చంద్రశేఖర్ తండ్రి దివంగత ఆగమయ్య రైల్వే ఉద్యోగి కావడంతో వికారాబాద్ నియోజకవర్గం మర్పల్లి మండల కేంద్రంలోనే నివాసం ఉండేవారు. చంద్రశేఖర్ పుట్టిన ఊరి కంటే వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన వారిగానే ఈ ప్రాంత ప్రజలు గుర్తించి రాజకీయంగా ఆదరించారు. 1985 సంవత్సరంలో టీడీపీ లో చేరి రాజకీయ అరంగేట్రం చేశారు. 1985 నుంచి 2004 సంవత్సరం వరకు టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2004 సంవత్సరంలో టీఆర్ఎస్ లో చేరి, 2004 అసెంబ్లీ ఎన్నికల్లో 5వ సారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2008 లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవికి సైతం రాజీనామ చేసి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. 5 సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా ఈ ప్రాంతం నుంచి చంద్రశేఖర్‌కు వికారాబాద్ నియోజకవర్గ ప్రజలు పట్టం గట్టారు. ప్రస్తుతం చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీలో చేరి పుట్టిన ఊరు సెంటిమెంటుతో జహిరాబాద్ అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగితే అక్కడి ప్రజలు ఆదరిస్తారా అనే చర్చ ప్రస్తుతం కొనసాగుతుంది. 2009, 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ప్రాంతం నుంచి ఓటమి చవి చూసిన చంద్రశేఖర్‌కు పుట్టినూరు సెంటిమెంటు కలిసొస్తుందని కొందరు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. వికారాబాద్ నుంచి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ కే కాంగ్రెస్ పార్టీ టిక్కెట్టు ఇవ్వనుండటంతో, పుట్టినూరు నుంచి పోటీ చేద్దామన్న ఆప్షన్‌ను చంద్రశేఖర్ ఎంచుకోనున్నట్లు పలు రాజకీయ వర్గాల వారు చర్చించుకుంటున్నారు. మాజీ మంత్రి చంద్రశేఖర్ మాత్రం.. పార్టీ అధిష్టానం ఎక్కడ పోటీ చేయమంటే..అక్కడి నుంచి పోటీ చేసేందుకు సిద్దంగా ఉన్నానంటూ బహిరంగంగా వెల్లడించారు. ఏదిఏమైన మాజీ మంత్రి చంద్రశేఖర్ రాజకీయంగా మరో వెలుగు వెలగాలని నియోజకవర్గ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.



మాజీ మంత్రి చంద్రశేఖర్‌ను ఆయన నివాసంలో ఆత్మీయంగా కలిసిన టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి

# తెలంగాణలో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే

**-సిఎంగా కెసిఆర్ హ్యాట్రిక్ ఖాయం**

**- మంత్రి మల్లారెడ్డి**

**-బిఆర్ఎస్‌లో చేరిన ఉపసర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి**

**శామీర్‌పేట, ఆగస్టు 16, ప్రభాతవార్త**

తెలంగాణలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, మరో సారి సిఎంగ కెసిఆర్ హ్యాట్రిక్ సాధించనున్నట్లు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలో గ్రామ ఉపసర్పంచు జి.ప్రభాకర్‌రెడ్డి, మరి కొందరు కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్‌లో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో చేరారు. గ్రామ మెయిన్ రోడ్డు అంబేద్కర్ విగ్రహం నుంచి బస్టాప్ వరకు బిఆర్ఎస్ నాయకుల ర్యాలీ కొనసాగింది. ఆ తరువాత గ్రామ ఉపసర్పంచు జి.ప్రభాకర్‌రెడ్డికి బిఆర్ఎస్ కండువాను మంత్రి మల్లారెడ్డి వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి మల్లారెడ్డికి గజమాలతో సన్మానించి సత్కరించారు. గ్రామ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలను చూసి పలువురు నాయకులు ఆకర్షితులు అయి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ఓట్లేస్తే సంక్షేమ పథకాలు దళితబంధు, ఆసరా ఫింఛన్లు పోతాయని అన్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు చేసింది ఏమి లేదని బిఆర్ఎస్ ప్రభుత్వమే ప్రజల్లో ఉంటూ అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను అందజేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు తప్ప చేతలు కావని విమర్శించారు. గ్రామపంచాయతీలో నిధులు లేనందున తాను స్వంత నిధులతో గ్రామాల్లో రోడ్లు, ఆలయాల నిర్మాణం పనులు చేపడుతున్నట్లు మంనరతి వివరించారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల వారు గోడల మీద రాతలు తప్ప ప్రజల గుండెల్లో లేరని, ప్రజల గుండెల్లో ఉన్నది బిఆర్ఎస్ పార్టీ మంత్రి మల్లారెడ్డినే అని అన్నారు. ఓట్లు అడిగే హక్కు బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి మల్కాజ్‌గిరి ఎంపి రేవంత్‌రెడ్డి ఉన్నా ఏనాడు గ్రామాలు పర్యటించలేదని, నిధులు ఇవ్వలేదని ఆయన విమర్శించారు. గ్రామంలో గృహలక్ష్మి పథకం కింద ఇళ్ల నిర్మాణాలకు మూడు లక్షల రూపాయలు ఇవ్వటం జరుగుతుందన్నారు. దళితబంధు దశలవారీగ దళితులకు అందజేయనున్నట్లు జాబితాలు సిద్ధం చేయటం జరుగుతుందన్నారు. ప్రాథమిక పాఠశాల భవనాన్ని శ్రీచైతన్య స్కూల్ వారితో మాట్లాడి 60 లక్షల రూపాయలతో పాఠశాల భవనాన్ని నిర్మించటం జరిగిందని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. అలియాబాద్ గ్రామ అభివృద్ధికి, సిసిరోడ్లు, ఆలయాల నిర్మాణం పనులు చేపడుతామన్నారు. గ్రామ ఉపసర్పంచు జి.ప్రభాకర్‌రెడ్డితో పాటు మరి కొందరు బిఆర్ఎస్ పార్టీలో చేరటం అభినందనీయమని, గ్రామాభివృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయి బాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, గ్రామ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్, ఎంపిటిసిలు సగ్గు శ్రీనివాస్, కోడూరి అశోక్, మండల రైతుసమన్వయ సమితి అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు జగదీశ్వర్‌గౌడ్, పలువురు బిఆర్ఎస్ నాయకులు, గ్రామ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



అలియాబాద్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి, పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు

## వనంలో మొక్కల సంరక్షణ ఎది?

**-పల్లె ప్రకృతి వనంలో పశువుల సంచారం**

**-కొరవాడిన అధికారుల పర్యవేక్షణ**

**-పట్టించుకొని పంచాయతీ కార్యదర్శి అధికారులు**



ధారుర్ స్టేషన్ గ్రామంలో పల్లె ప్రకృతి వనంలో సంచరిస్తున్న పశువులు

**ధారుర్ ఆగస్టు16,ప్రభాతవార్త :**

పల్లెల్లో మరింత ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లె పల్లెకు ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేసి పల్లె వాసులకు పసందైన వాతావరణం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది.అయితే ప్రకృతి వనం వద్ద నిర్వహణ కొరవడంతో వనంలో నాటిన మొక్కలు పశువుల పాలువుతున్నాయి.బుధవారం మండల పరిధిలోని ధారుర్ స్టేషన్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వనంలో పశువులు యథెచ్ఛగా సంచరిస్తున్నాయి.గుంపులు,గుంపులుగా పశువులు ప్రకృతి వనంలోకి వెళ్లడంతో మొక్కలు ధ్వంసం అయ్యే పరిస్థితి నెలకొంది.ఇంత జరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.ఈ ప్రాంతంలో ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేని కారణంగానే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు.దీంతో ప్రభుత్వం లక్ష్యం నీరుగారుతుందని గ్రామస్తులు మండిపడుతున్నారు.ఇది ఇలా ఉండగా..స్థానిక మండలం కావడంతో పంచాయతీ కార్యదర్శి ఇష్టరాజ్యాంగ విధులకు హాజరవుతుందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా క్షేత్రస్థాయి అధికారులు పరిశీలించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అనంతగిరి అడవిలో బైక్..కార్ రేస్..

**-కార్లు, బైకులతో సాహస విన్యాసాలు**

**-ఆకతాయిల ఆటలతో పర్యాటకుల భయాందోళన**

**వికారాబాద్,ఆగష్టు 16, ప్రభాతవార్త:**

అనంతగిరి అటవీ ప్రాంతంలో కొందరు ఆకతాయిలు బైక్..కార్లు విన్యాసాలు చేస్తూ పర్యాటకులను భయాంధోళనకు గురి చేశారు. పందెం కాస్తూ.. బైక్..కార్ వినాసాలు చేశారు. మంగళవారం జెండా పండుగ అనంతరం సెలవు వాతావరణం నెలకొనడంతో.. హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన కొందరు యువకులు అనంతగిరికి పెద్ద ఎత్తున వచ్చారు. వారు వచ్చిన కార్లు, బైక్ లతో పందేలు కాచి పందాలతో అలజడి సృష్టించారు. అనంతగిరి అందాలను వీక్షించేందుకు వచ్చిన పర్యాటకులు, శ్రీ అనంత పద్మనాభ స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు ఆకతాయిల విన్యాసాలతో కాస్త భయ భ్రాంతులకు గురయ్యారు. అక్కడి అధికారులకు ఫిర్యాదు చేద్దామన్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అధికారులు నిమగ్నం కావడంతో అధికారులు పర్యాటకులకు అగుపించలేదు. దీంతో ఆకతాయిలు మరింత చెలరేగిపోయారు. ఉదయం 10 గంటల ుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అనంతగిరి వ్యూ పాయింట్ల వద్ద, ఆలయ పరిసరాల్లో బైక్, కారు పందాలు పెట్టుకొని స్థానికుల ు, సందర్శకులు భయభ్రాంతులకు గురిచేశారు. సాహసోపేతమైన విన్యాసాలతో కార్లు, బైక్‌లు చేసే పెద్ద పెద్ద శబ్దాలతో దుమ్ము రేపారు. ఈ సంఘటన సంబంధించిన దృష్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సంబంధిత అధికారులు ఇలాంటి సంఘటనపై ప్రత్యేక దృష్టిసారించి, బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని పర్యాటకులు, భక్తులు కోరుతున్నారు.



అనంతగిరిలో బైక్ రేస్ లతో పర్యాటకులను హడలెత్తిస్తున్న యువకులు

# డైల్ 100 కాల్స్ పైన నిర్లక్ష్యం చేయవద్దు : జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

జిల్లాలోని పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ...ఇప్పటి వరకు జిల్లాలో నమోదు అయిన మరియు పాత కేసుల యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎలాంటిఫైల్‌లు పెండింగ్‌లో ఉంచవద్దని ఎప్పటికప్పుడే అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు.యూఐ కేసులు ఎన్‌బిడబ్ల్యూఎస్, పాత పెండింగ్ కేసులు,పిఓసిఎస్ఓ కేసులు,ఎస్సీ,ఎస్టీ కేసులు మరియు ఎన్‌డిపిఎస్ యాకర్ట కేసులపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీస్ అధికారులు ప్రతి శనివారం పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశాలను తప్పని సరిగా ఏర్పాటు చేసుకొని అందరూ పోలీస్ సిబ్బందితో పోలీస్ అధికారులు మాట్లాడాలన్నారు.పోలీస్ అధికారులందరూ రోడ్డు యాక్సిడెంట్‌లు, ఆత్మహత్యలు జరుగుటకు కారణాలు తెలుసుకొని వాటిని తగ్గించాలని ఎక్కువగా నమోదు అవుతున్న పోలీస్ స్టేషన్‌లలో కలజాత బృందం,అధికారులతో ప్రజలలో అవగాహన కల్పించాలని రాత్రి సమయంలో వచ్చేటటువంటి డైల్ 100 కాల్స్‌పైన ఎవ్వరు కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని పోలీస్ అధికారులు తమ పోలీస్ స్టేషన్ పరిధిలలో కార్డన్ సెర్చ్,నాకబంధీ ,పౌరహక్కుల దినం,వెహికిల్ చెకింగ్ ,మెడికల్ క్యాంపు,రక్తదాన శిబిరాలు మొదలగు కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని ప్రజలలో సిసిటివల పైన అవగాహన ఏర్పాటు చేసి సిసిటివిలు పెట్టాలని పెండింగ్ ఎన్‌బిడబ్ల్యూఎస్‌పైన ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఎన్ఫోర్స్మెంట్ కేసులను పెంచుకోవాలని మహిళలపైనా జరిగే నేరాలపైన ప్రత్యేక నిఘా పెట్టాలని జిల్లాలోని నేరస్తులపైనా ప్రత్యేక నిఘా పెట్టి చెడు ప్రవర్తన కల్గిన మరియు అలవాటు పడిన నేరస్తులపైనా రౌడి ,సెస్పెక్ట్ ,హిస్ట్రీ షీట్స్ ఓపెన్ చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావు,డిటిసి అదనపు ఎస్పీ మురలీధర్ ,వికారాబాద్ సబ్ డివిజన్ అదనపు ఎస్పీ సత్యనారాయణ,పరిగి డిఎస్పీ కరుణా సాగర్ రెడ్డి,తాండూరు డిఎస్పీ శేఖర్ గౌడ్,జిల్లా వెర్టికల్ మానిటరింగ్ డిఎస్పీ జనయ్య,ఏఆర్ డిఎస్పీ వీరేశం,సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌లు,ఇన్స్‌పెక్టర్‌లు,ఎస్‌హెచ్ఓలు,ఇతర సిబ్బంది,పాల్గొన్నారు.




# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రచారం చేయాలి : కలెక్టర్ అమోయ్‌కుమార్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 16, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రచారం నిర్వహించనున్నట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. నగరం నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధాన జాయింట్ అధికారి సర్ఫరాజ్ అహ్మద్ రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగనున్న సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. దీనిలో జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియతో కలిసి దీనిలో పాల్గొన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణ, నియోజకవర్గాల్లో ఓటింగ్ టర్న్ అవుట్ పెంపునకు తీసుకోవాల్సి న చర్యల గురించి, నూతన ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాలో లింగనిష్పత్తి, జనాభా ఓటర్ల నిష్పతి, పలు అంశాలపై రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో నూతనంగ మంజూరు చేసిన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులు ముద్రించి అందించాలని అన్నారు. జిల్లాలో నూతనంగ నమోదు అయిన ఓటర్ల వివరాలు,గుర్తింపు కార్డులు పంపిణీ చేసిన కార్డులపై నివేధిక సమర్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ కేంద్రాల వారీగ జనాభా ఓటర్ల నిష్పత్తి, ఓటర్ల యువ ఓటర్ల నిష్పత్తి పై సమాచారం అందించాలన్నారు. ఓటింగ్ శాతంపెంపునకు ప్రజలకు అవగాహన కల్పించే విధంగ ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ఈ నెల 19న ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రాలలో ఉదయం ఓటరు ప్రాముఖ్యతను వివరిస్తూ ఐటఫ్‌ఫర్ ష్యూర్ అనే నినాదంతో ప్రచారం నిర్వహించాలన్నారు. 5కెరన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని, పకడ్బంధీగ ఏర్పాట్లు చేయాలన్నారు. యువత వచ్చే విధంగ ప్రోత్సహించాలన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రచారం ముమ్మరంగ నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని విద్యా సంస్థలలో ఎలక్రోటరల్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, ఓటరు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని అన్నారు. రెండవ విడత ఓటరు జాబితా సవరణలో భాగంగ డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల కంటే ముందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలన్నారు. రెండవ ఓటరు జాబితా సవరణ షెడ్యూల్ పై జాబితాపై సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ నెల 21న విడుదల చేస్తామని, సెప్టెంబరు 19లోపు అభ్యంతరాలు, నూతన ఓటర్ల నమోదు ధరఖాస్తులు స్వీకరించటం జరుగుతుందని అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఎన్నికల సూపరిండెంట్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ అమోయ్‌కుమార్ పాల్గొన్న అధికారులు తదితరులు

## శ్రీవారి ఆలయంలో వైభవంగా పూలంగి సేవా

**కొడంగల్, ఆగస్టు 16ప్రభాతవార్త**

పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెందిన కొడంగల్ పట్టణంలోని శ్రీమహలక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా స్వామివారికి పలు రకాల పుష్పాలతో స్వామివారికి పూలంగి సేవ పూజలు వైభవంగా నిర్వహించారు. ఉదయం వేళల్లో స్వామివారికి విశేష అలంకరణలతో అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి వివిధ రకాల పూజలతో అలంకరించి పూలంగి సేవా పూజలు నిర్వహించారు. పూలంగి సేవ పూజల్లో కొడంగల్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## జన్యు సంబంధ సమస్యల నివారణపై అవగాహన

### -ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన కౌన్సిలర్ రమాదేవి



మొబైల్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి వివరాలు తెలుసుకుంటున్న ఘట్‌కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ రమాదేవి

**ఘట్‌కేసర్, ఆగష్టు 16, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్‌లో బుధవారం మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మొబైల్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. సీసీఎంబీ, వివిటిఎంల సంయుక్త నిర వ్వహణ మహిళా డిగ్రీ గురుకుల కళాశాలల ఆధ్వర్యంలో జన్యు పరమైన సంబంధ సమస్యలపై అవగాహన కల్పించారు. మేనరికాల వివా హాల కలిగే సమస్యలను అరికట్టడంపై 20 అంశాలకు సంబంధించిన ప్రద ర్శనను నిర్వహించారు. ఇబ్రహీంపట్నం, మహేంద్రహిల్స్, బుద్వేల్ తెలం గాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా కళాశాలకు చెందిన అధ్యాప కులు, విద్యార్థులు పాల్గొన్నారు. జన్యు సంబంధమైన వ్యాధులను ముందు జాగ్రత్తగా ఏవిధంగా నివారించే విషయంపై ప్రదర్శనలో తెలియజేశారు. ఘట్‌కేసర్ 2వ వార్డు కౌన్సిలర్ రమాదేవి విచ్చేసి ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఆర్‌సిఓ నాగకళ్యాణి, ప్రిన్సిపల్ విజయ లక్ష్మి, హేమమాలిని, వెంకటేశ్వర్, మాజీ వార్డుసభ్యురాలు విమల, పందిరి శశికళ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలి: చైర్‌పర్సన్



ఘట్‌కేసర్‌లో విద్యార్థులకు బస్‌పాస్‌లను అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

**ఘట్‌కేసర్, ఆగష్టు 16, ప్రభాతవార్త:**

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉత్తములుగా ఎదగాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్‌లోని ప్రాథమిక పాఠశాలలో 150 మంది విద్యార్థులకు ఉచితంగా ఆర్టీసీ బస్‌పాస్‌లను బుధవారం ఆమె అందజేశారు. ఆర్టీసీ నుంచి విద్యార్థులకు ఉచితంగా పాస్‌లు అందిస్తుండగా చైర్‌పర్సన్ 150 మందికి సంబంధించి సర్వీస్‌చార్జ్ చెల్లించి పాస్‌లను అందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు తన వంతు కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలలను మరింత అభివృద్ధి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో వివిఓ రాజబోయిన రాంచందర్, నాయకులు ఫయిమ్, విజయ్, సాయికిరణ్, కడుపొల్ల సాయి కిరణ్, నిఖిల్, సందీప్‌చారీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## డీడీఎన్ఎస్ అర్చక సమ్మేళనానికి తరలిన అర్చకులు



ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళ్తున్న అర్చకులు

**కొడంగల్, ఆగష్టు 16ప్రభాతవార్త**

దూప దీప నైవేద్య అర్చక సంఘం(డిడిఎన్ఎస్) అధ్వర్యంలో బుధవారం షాద్‌నగర్ టీటీడీ కళ్యాణ మండపంలో నిర్వహించే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఆత్మీయ సమ్మేళనానికి ఉదయం ఇక్కడ4ఇ నుంచి అర్చకుల బృంధం తరలి వెళ్ళారు. సమ్మేళన కార్యక్రమంలో డిడిఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవశర్మకు జిల్లా డిడిఎన్ఎస్ అధ్యక్షులు లోకూర్తి జయతీర్థాచారి వినతిపత్రం అందించారు. ఇటీవల కొత్తగా నియామకం అయిన ప్రొసీడింగ్ అందుకున్న అర్చకులకు ప్రభుత్వం నుంచి నోటిఫైడ్ అందించాలని, ఎండోమెంట్ శాఖ ద్వారా వేతనాలు అందించేలా కృషి చేయాలని వినతిపత్రంలో పేర్కొన ్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల ప్రకటించిన రూ.10వేల వేతనానికి సంభందించి జీఓ విడుదల చేసేలా కృషి చేయాలని తెలిపారు. అర్చకులకు బకాయి ఉన్న వేతనాలు అందించేలా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో డిడిఎన్ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు చంద్రకాంత్‌రావు, సంఘం కార్యవర్గ సభ్యులు అఖిలేష్, శ్రీకాంతాచారీ తదితరులు తరలివెళ్ళారు.

## వాజ్‌పేయి జీవితం అందరికీ ఆదర్శం: ఎంపిపి

**ఘట్‌కేసర్, ఆగష్టు 16, ప్రభాతవార్త:**

మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారీ వాజ్‌పేయి దేశానికి అందించిన సేవలు మరువలేనివని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ అటల్‌బిహారీ వాజ్‌పేయి వర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్ ్పించారు. వాజ్‌పేయ్ ప్రధా నమంత్రిగా సమర్థవంతంగా సేవలు అందించి కేంద్ర పథకాలతో గ్రామీణ ప్రజలను అభివృద్ధి, సంక్షేమానికి ఎంతగానో కృషి చేశారని జాతీయ రహదారుల నిర్మాణం చేశారని ఎంపిపి కొనియాడారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ శ్రీనివాస్, ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, మండల బిజెపి అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు, సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మండల పార్టీ ప్రధానకార్యదర్శి కొటగిరి ప్రభంజన్‌గౌడ్, నాయకులు ఎదుగని శ్రీరాములు, బసవ రాజుగౌడ్, ఏనుగు మచ్చేంధర్‌రెడ్డి, వీరారెడ్డి, శివనాయక్, నరేశ్, శ్రీకాంత్, రాజశేఖ ర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో వాజ్‌పేయికి నివాళులు అర్పిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, బిజెపి నాయకులు

# పేదలకు అండగా సిఎం సహాయనిధి : ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**నారాయణఖేడ్, ఆగస్టు 16 ప్రభాతవార్త:**

సిఎం సహాయ నిధి పేదలకు ఎంతో అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఆయా గ్రామాల లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను ఆయన అందజేశారు. అనంతసాగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నేత ఖాజమియా సోదరుడి కుమారుని భార్య ఫాతిమాకు ఆసుపత్రుల ఖర్చుల నిమిత్తం రూ.1,00,000ల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్, సిర్గాపూర్ మండల అధ్యక్షుడు సంజీవన్ రావుపాటిల్, మనూరు మండల అధ్యక్షుడు విఠల్ రావు, సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ సిద్దు, నాయకులు అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.

**బిఆర్ఎస్‌లో చేరిక...**

సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పుల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే ఎం. భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారు రుబేన్, అశోక్, సంజీవ్, పేతురు, సాయిలు, వారి కుటుంబ సభ్యులు చేరారు. కార్యక్రమంలో మండల జడ్పీటీసీ సభ్యులు రాఘవరెడ్డి, ఉప సర్పంచ్ కిష్టారెడ్డి, నాయకులు హన్మంతురెడ్డి, సంగమేష్, పాల్గొన్నారు.



చెక్కులను అందజేస్తున్న భూపాల్‌రెడ్డి

**ఎమ్మెల్యే పరామర్శ...**

నారాయణఖేడ్ మండలం అబ్బెంద గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సంజీవ్‌సాగర్ తల్లి మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బుధవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. కాగా అదేగ్రామానికి చెందిన నర్సన్న కుమారుడు సుధీర్ శంషాబాద్ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శించారు.

ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ లక్ష్మిబాయిరవీందర్ నాయక్, మండల కో ఆప్షన్‌సభ్యులు నవాబ్, ఎంపీటీసీ జగదేవి, వెంకట్ రెడ్డి, సర్పంచ్ సుదర్శన్ రావు, ఎంపీపీ తనయులు కర్ర రమేష్ చౌహాన్, బిఆర్ఎస్‌వి నారాయణఖేడ్ మండల అధ్యక్షులు పోతుల సుధాకర్ తదితరులు ఉన్నారు.

# పోరాటాలతోనే కల్లు గీత వృత్తికి రక్షణ

### గౌడ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్



మాట్లాడుతున్న రమేష్‌గౌడ్

**మనూర్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** పోరాటాలతోనే కల్లు గీత వృత్తికి రక్షణ దక్కుతుందని గౌడ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ సూచించారు. మండలంలోని బోరంగ గ్రామంలోని బోరంచ నల్లపోచమ్మ ఆలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు అంజన్నగౌడ్ అధ్యక్షతన అమరవీరుల యాదిలో సామాజిక చైతన్యయాత్ర సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్‌గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్నగౌడ్ మాట్లాడుతూ ఆగస్టు 2 బొల్లగాని పుల్లయ్య 35వ వర్ధంతి నుంచి 18న సర్వాయి పాపన్న 373వ జయంతి వరకు సామాజిక చైతన్యం కల్పిస్తున్నామని, అమరుల యాదిలో పేరుతో కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన కామ్రేడ్ బొమ్మగాని దర్శి బిక్షం, ఎస్.ఆర్ దాట్ల, తొట్ల మల్సూర్, దేశినీ చిన్నమల్లయ్య, పేరుమాండ్ల జగన్నాథం, బొల్లగాని పుల్లయ్య, వర్దేల్లి బుచ్చి రాములు, భైరు మల్లయ్య, వీరగోని చెన్న గౌడ్‌లను సంఘం నాయకులను స్మరించుకుంటూ యాత్రలు కొనసాగుతాయన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని గ్రామగ్రామాన నిర్వహించాలన్నారు.

**18న సంగారెడ్డిలో బైక్ ర్యాలీ...**

బహుజన వీరులు సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతిని పురష్కరించుకుని ఈ నెల 18వ తేదీన జిల్లా కేంద్రమైన సంగారెడ్డి ఉదయం 9 గంటల నుంచి పట్టణంలోని ఐబి నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు కొనసాగుతుందన్నారు. కలెక్టరేట్ ఆవరణలో జయంతి సభను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమానికి గౌడ కులస్థులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు కుమార్‌గౌడ్, శేఖర్‌గౌడ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు నరసింహాగౌడ్, నాయకులు లక్ష్మాగౌడ్, భూమాగౌడ్, రామచంద్రగౌడ్, శ్రీనివాస్ గౌడ్, మల్లేశం గౌడ్, అంజాగౌడ్, బాలాగౌడ్, బాలరాజ్ గౌడ్, పందరి గౌడ్, రమణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ తదితరులు

## సిఎం రాక... నర్సాపూర్‌లో పరిశుభ్రత పనులు

**నర్సాపూర్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ మెదక్‌కు రాక సందర్భంగా నర్సాపూర్‌లో మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ ఆధ్వర్యంలో పారిశుధ్యం, పరిశుభ్రత పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా కార్మికులచే నర్సాపూర్‌నుండి మెదక్ వెళ్లే ప్రధాన రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటి నీరు పోయుడం జరిగింది. అంతేగాక బస్టాండ్ ప్రధాన రోడ్డు గుండా పరిశుభ్రం చేశామని మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ తెలిపారు. కాగా దుకాణాల ముందు పుట్‌పాత్‌లలో పెద్ద చెట్ల కుండీలను ఏర్పాటు చేశామని తెలిపారు. సిఎం కెసిఆర్ ఈ రోడ్డుగుండా మెదక్‌లో జరిగే బహిరంగ సభకు వెళుతున్నందున పరిశుభ్రం చేశామని, అదేవిధంగా నర్సాపూర్ బస్టాండ్ రోడ్డులో చెత్తాచెదారాలు లేకుండా పనులు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులను అరెస్ట్ చేయడం అన్యాయం

### టిఎస్ యుటిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు

**నర్సాపూర్, ఆగస్టు 16.ప్రభాతవార్త:** సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులను అక్రమంగాఅరెస్ట్‌చేయడం అన్యామని టిఎస్‌యుటిఎఫ్ మెదక్‌జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రావు ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వశిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు టైంస్కేల్ ఇవ్వాలని, రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ బుదవారం హైదరాబాద్‌లోని ఎస్పిడి కార్యాలయం ముందు నిరసన చేస్తున్నవారిని పోలీసులు అరెస్ట్ చేసి నిర్బంధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజా స్వామ్య బద్దంగా తమ హక్కుల కోసం పోరాడుతున్న ఉద్యోగులను అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమని అన్నారు. వారికోర్కెలను ప్రభుత్వానికి తెలయజేయడం కోసం తీసుకున్న ఉద్యమ రూపం తప్ప మరేమీకాదని అన్నారు. ప్రభుత్వం వెంటనే సర్వశిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న ఎంఐఎస్ కోఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్, సిఆర్‌పి, కెజిబివి సిఆర్‌టి, పిజీ సిఆర్‌టి, ఎస్ఓ, ఇతర సిబ్బంది అందరికి టీ టైం స్కేల్ ఇవ్వాలని, రెగ్యులరైజ్ చేయాలని టిఎస్‌యు టిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు జి.శ్రీనివాస్‌రావు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె.పద్మారావు డిమాండ్ చేశారు.

## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

**మెదక్ రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** నేడు మెదక్‌లో నిర్వహించే జాబ్‌మేళాను నిరుద్యోగులే సద్వినియోగపర్చుకోవాలని ఎమ్మెల్సీ, కేసీఆర్ రాజకీయ వ్యక్తిగత కార్యదర్శి శేరి సుభాష్‌రెడ్డి కోరారు. నిరుద్యోగ యువతి, యువకులు బయోడేటాలను సంబంధిత, సర్టిఫికెట్‌లతో ఉదయం 9 గంటల వరకు మెదక్‌లో హజరుకావాలన్నారు. 70 ప్రవేటు పరిశ్రమల ప్రతినిధులు ఈ జాబ్ మేళాలో నిరుద్యోగులకు ఉద్యోగం ఇవ్వడానికి ముందుకు వచ్చారన్నారు. పదవ తరగతి పాస్, ఫెయిల్ అయిన వారి నుండి పిజి పూర్తి చేసిన వారు ఈ జాబ్‌మేళాలో పాల్గోనాలని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో తాను నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న విఆర్ఏలు

## మున్సిపల్ ముందు విఆర్ఏల నిరసన

**జహీరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు విఆర్ఏలు బుధవారం ధర్నా, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వం విఆర్ఏ వ్యవస్థను రద్దు చేసి ఆయా ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలు కల్పించిన విషయం పాఠకులకు విదితమే. బుధవారం విధుల్లో చేరేందుకు 25 మంది విఆర్ఏలు విధుల్లో చేరేందుకు మున్సిపాలిటీకి వచ్చి కమీషనర్‌కు కలుసుకుని తమ అపాయింట్‌మెంట్ ఉత్తరాలను అందచేశారు. అయితే మున్సిపల్ కమీషనర్ మల్లారెడ్డి విధుల్లో చేరేందుకు వచ్చిన విఆర్ఏలను రేపటి నుంచి (17వ తారీఖు నుంచి ) ఉదయం 5 గంటలకు కార్యాలయానికి వచ్చి శానిటేషన్ అధికారి చెప్పిన విధంగా శానిటేషన్ పనులు, సఫాయి పనులు చేయాలని ఆదేశించడంతో విఆర్ఏలు నిరసనకు దిగారు. తాము సఫాయి పనులు చేయడం ఏమిటని, అలాంటి పనులు చేయమని, అవసరమైతే ఉద్యోగాలను వదులుకుంటామని నిరసన వ్యక్తం చేస్తూ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. ఇదిలా ఉండగా విఆర్ఏలు జాయినింగ్ ఉత్తరాలను కమీషనర్‌కు అందించారు. సఫాయి పనులు చేయమని జిల్లా కలెక్టర్‌తో కలిసి విన్నవిస్తామని విఆర్ఏలు పేర్కొన్నారు.

## బాధిత కుటుంబీకులకు పరామర్శ

**మిరుదొడ్డి, ఆగస్టు 16, ప్రభాతవార్త :** దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని మోతే గ్రామంలో చంద్రమౌళి కుటుంబాన్ని బుధవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సోలిపేట సుజాత రామలింగారెడ్డి పరామర్శించి ఓదార్చారు. అమె వెంట సర్పంచ్ పంజరి శ్రీనివాస్, పార్టీ నాయకులు రవి, చంద్రం, రాజేశ్వర్, మురళి, చంద్రం, రాజిరెడ్డి, రమేష్, శ్రీనివాస్, రాము, నర్సింహ్మారెడ్డి, ఇంద్ర, రాజశేఖర్, దిలీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి : ఎంపిపి

**మిరుదొడ్డి, ఆగస్టు 16, ప్రభాతవార్త :** అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని ఎంపిపి సాయిలు అన్నారు. గొల్ల కుర్మలకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం సబ్సీడిపై గొర్రెలను పంపిణీ చేస్తుందన్నారు. మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో బుధవారం అయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో 11 మంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకోగా 9 మందికి మంజూరు చేయడం జరిగిందన్నారు. ఒక లక్ష 75 వేల రూపాయాలతో ఒక్కో కుటుంబానికి 20 గొర్రెలతో పాటు ఒక గొర్రె పొట్టేలు అందించడం జరుగుతుందన్నారు. గొల్ల, కుర్మల అర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పుష్పబాగులు, డాక్టర్ మౌనిక, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బాలరాజు, బిఆర్ఎస్ నాయకులు లింగం, ఎల్లారెడ్డి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికి దళితబంధు ఇవ్వాలంటూ ధర్నా

**జోగిపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త:**

దళితబంధు అర్హులైనవారికికాకుండా బంధుప్రీతి, సానుభూతిపరులకే ఇవ్వటం ఏంటని ఆగ్రహించిన గ్రామస్తులు ధర్నాకు దిగారు. మండల పరిధిలోని మన్‌సాన్‌పల్లి గ్రామంలో మొత్తం 127 దళిత కుటుంబాలుంటే కేవలం 8మందికి మాత్రమే దళిత బందుకు ఎలా ఎంపిక చేస్తారంటూ ఆ గ్రామ దళితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని దళితులందరికీ దళితబంధు ఇవ్వాల్సిందేనని బుధవారం అందోలు ఎంపిడివో సత్యనారాయణకు మెమోరాండం అందచేయటంతోపాటు అసలు ఏ విధంగా ఎనిమిది మందిని ఎంపిక చేశారంటూ ప్రశ్నించారు. అయితే తమకు కలెక్టర్ నుంచి వచ్చిన జాబితానే అని ఆయన సమాధానం ఇవ్వటంతో ఆగ్రహించిన దళితులు అక్కడి నుంచి నేరుగా జోగిపేటలోని హనుమాన్ చౌరస్తాకు చేరుకుని అక్కడ సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసి, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితబంధులో పక్షపాతం చూపుతున్నారని, తమ పార్టీకి చెందినవారికి బందువులకు మాత్రమే ఈ పథకం కింద ఎంపిక చేస్తున్నారని విమర్శించారు. అలాకాకుండా అర్హులైన దళితులందరికీ దళితబంధు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



జోగిపేటలో సిఎం కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న మన్‌సాన్‌పల్లి గ్రామ దళితులు

## ఏయూలో సీఈఈపిఆర్‌పై అవగాహన



ఏయూలో సీఈఈపీఆర్ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు

**ఘట్‌కేసర్, ఆగష్టు 16, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాయంలో బుధవారం ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ ప్రాక్టీస్ అండ్ రీసెర్చ్ (సీఈఈపిఆర్) ఆధ్వర్యంలో అధ్యాపకులకు అవగాహన కల్పించారు. తరగతి గదుల్లో అవలంభించిన వారి ఉత్తమ పద్ధతులను పరస్పరం మార్పిడి చేసుకోవడానికి ఈసమావేశం వేదిక అందించిందని సీఈఈపీఆర్ ద్వారా 24 పేపర్లు అందగా 18 పేపర్లు ప్రదర్శనల కోసం ఎంపిక చేశారు. ఫెయిర్డ్ టీచింగ్ ఎ ప్రొఫెసర్ డవలప్‌మెంట్ టూలీ ఫర్ ఫ్యాకల్టీ అండ్ స్టూడెంట్స్ అనే పేపర్ కోసం స్కూల్‌ఆఫ్ మేనేజ్‌మెంట్ నుంచి డాక్టర్ మన్సూర్ బృందం మొదటి బహుమతిని పొందారు. రెండో కన్సోలేషన్ బహుమతులలో మెకానిక్ ఇంజనీరంగ్ విభాగానికి చెందిన ఎ.నీరజ, అప్లికేషన్ ఆఫ్ ప్రాజెక్టు బేస్డ్ లెర్నింగ్ ఇన్ కైనమాటిక్స్ ఆఫ్ మెషిన్ కోర్సు అనే పేపర్‌కు బహుమతిని పొందారు. మరొక బహుమతి జె.అపర్ణ ప్రియ బృందం కైవసం చేసుకుంది. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ నుంచి ట్రాన్స్‌ఫార్మింగ్ లెర్నింగ్ విత్ సర్క్యూట్ డిజైన్ ఎ స్టూడెంట్-సెంట్రిక్ అప్రోచ్‌టు ప్రాక్టికల్ అప్లికేషన్స్ పేపర్‌తో ఇండఓ యూనివర్సిటీ కోలాబరేషన్ పర్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ (ఐయుసీఈఈ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణవేదుల, డైరెక్టర్-స్ట్రాటజీ, ఆపరేషన్స్ అండ్ హెచ్‌ఆర్ కెజీఆర్‌సీఈటి టి.సంధ్య, సెంటర్ హెడ్ టి.సంధ్యతో కూడిన ప్రత్యేక జ్యూరీ పేపర్‌లను మూల్యాంకనం చేసింది. ఇంజనీరింగ్ విద్య అభివృద్ధి కోసం కెజీఆర్‌సీఈటి కాన్‌క్లేవ్‌లో వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులతో పాటు డీన్లు, డైరక్టర్లు, పలు విభాగాధిపతులు, సీఈపీఆర్ డైరెక్టర్ డాక్టర్ మధు, సమన్వయకర్తలు డాక్టర్ రఘు, ఇంద్రకాంతి, డాక్టర్ సరిత, అజిత పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన ఏఓ

**న్యాల్‌కల్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** మండలంలోని గంగ్వార్ చౌరస్తాలోని వెంకటేశ్వర ఎరువుల, విత్తనాలు దుకాణాన్ని బుధవారం వ్యవసాయ అధికారి ఎన్.లావణ్య తనిఖీ చేశారు. అమ్మకానికి సిద్దంగా ఉంచిన ఫెస్టిసైడ్ శాంపుల్‌లను సేకరించినట్లు లావణ్య పేర్కొన్నారు. దుకాణంలో రైతులు కొనుగోలు చేసిన ప్రతి దానికి బిల్లులు అందించాలని, రైతులు సైతం తాము కొనుగోలు చేసిన వస్తువులకు సంబంధించిన బిల్లులను తీసుకుని సాగు చేసిన పంట రాసులు అయ్యే వరకు భద్రంగా ఉంచుకోవాలని సూచించారు.

## రామతీర్థం ఆంజనేయస్వామి గుడిలో అఖండ జ్యోతి

**పాపన్నపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలోని శ్రీరామబంటు ఆంజనేయస్వామి వారి ఆలయంలో అమావాస్య పర్వదినాన్ని పురష్కరించుకుని అఖండ జ్యోతిని వెలిగించి ప్రారంభించినట్లు బిఆర్ఎస్ నాయకులు బాబాగౌడ్ పేర్కొన్నారు. ఆలయంలో వెలిగించిన జ్యోతి రౌండ్ ద క్లాక్‌గా (24 గంటలు) పాటు వెలుగుతూ ఉంటుందన్నారు. అఖండ జ్యోతి బద్రీనాథ్ ఆలయంలో మాదిరిగా నిత్యం వెలుగుతోందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పూజారి అడివప్ప, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సమీకృత మార్కెటింగ్ కోసం నిరంతరం కృషి

శామిర్‌పేట ఆగస్టు16, ప్రభాతవార్త :భోళా శంకర్‌తో ప్రముఖ ప్యాకేజ్డ్ డ్రింకిం గ్ వాటర్ బిస్లరీ తన భాగస్వామ్యాన్ని ప్రకటించింది. భాగస్వామ్యంలో భాగం గా పరిమిత ఎడిషన్ బాటిళ్లపై ఎగ్మాటిక్ సూపర్ స్టార్ చిరంజీవి చిత్రాలను బిస్లరీ అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పరిమిత ఎడిషన్ బాటిళ్లు ఆంధ్రప్రదేశ్-తెలంగాణ మార్కెట్లలో అందుబాటులో ఉంటాయి. భాగస్వామ్యం గురించి హెడ్ తుషార్ మాట్లాడుతూ..మెగా బ్లాక్ బస్టర్‌లతో సమీకృత మార్కెటింగ్ ప్రచారాలను జారీ చేసుందుకు నిరంతరం చేస్తున్న ప్రయత్నాలు మార్కెట్‌లలో మా బ్రాండ్ అనుబంధాన్ని పెంచుకునేందుకు సహాయపడుతుందని వెల్లడించారు.

## కేతకి ఆలయానికి భక్తుల పాదయాత్ర

**మనూర్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయానికి మండలంలోని ఆయా గ్రామాల నుంచి భక్తులు పాదయాత్రగా తరలి వెళ్లారు. ఝరాసంగంలో కొలువున్న శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయానికి బుధవారం అధిక శ్రావణ మాస అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని మనూర్‌తోపాటు మండలంలోని మైకోడ్ తదితర గ్రామాల నుంచి భక్తులు ఝరాసంగంకు పాదయాత్రగా వెళ్లి దైవదర్శనం చేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అమావాస్య పర్వదినాన పరమేశ్వరుడిని దర్శించుకుంటే శుభాలు కల్గుతాయని భక్తుల ప్రగాడ నమ్మకం. దారొపొడుగున స్వామి వారిని స్మరిస్తూ భక్తులు కాలినడక స్వామి వారి దర్శనానికి పయనమయ్యారు.

## 19న మొగుడంపల్లి సర్వసభ్య సమావేశం

**జహీరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** ఈ నెల 19వ తేదీన నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మహేష్ ఒక ప్రటకనలో పేర్కొన్నారు. ఎంపిపి అధ్యక్షురాలు ప్రయాంక గుండారెడ్డి అధ్యక్షతన ఉదయం 11.30 గంటలకు జరిగే సమావేశానికి ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించి పూర్తి నివేదికలతో విధిగా హాజరు కావాలని సూచించారు. మండల సభ్యులు సమావేశానికి హాజరై మండలాభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేయాలని ఎంపిడిఓ మహేష్ సూచించారు.

## మిత్ర-88 ఆధ్వర్యంలో ముగ్గురు విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్

**జోగిపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త:** మిత్ర-88 ఆధ్వర్యంలో పదవ తరగతిలో గత సంవత్సరానికిగాను అత్యుత్తమ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్‌తోపాటు నగదు బహుమానాన్ని అందచేశారు. జోగిపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు మిత్ర-88గా ఏర్పడి, పది సంవత్సరాలుగా పాఠశాల అభివృద్ధికి సహకారం అందించటంతోపాటుప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్‌మెడల్ అందచేస్తున్నారు. అందులో భాగంగానే కె.శ్రీకాంత్‌కు అల్లె శివరాజ్ స్మారకంగా అల్లె మహావీర్ గోల్డ్‌మెడల్ అందచేయగా, మర్రి ప్రదీప్ రూ.2వేలు నగదు బహుమతి అందచేశారు. అలాగే ఏ.అభిషేక్‌కు దుర్గారెడ్డి స్మారకంగా ఎం.శ్రీనివాస్ రెడ్డి గోల్డ్‌మెడల్ అందచేయగా చందూరి రమేష్ రూ.2వేల నగదు బహుమతిని అందచేశారు. ఆర్.ప్రవీన్‌కు కోటగిరి కళావతి స్మారకంగా జగన్నాథం గోల్డ్‌మెడల్ అందచేయగా నాదులాపూర్ విఠల్ రూ.2వేలు నగదును అందచేశారు. వీరందరికి మిత్ర-88 తరపున ప్రశంసాపత్రాలనూ అంద చేశారు.

## అక్రమ అరెస్టులు తగదు

**మునిపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త:** సమగ్రశిక్షాలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు హక్కుల సాధన కోసం(పే స్కేలు, రెగ్యూలరైజ్ చేయాలని) హైదరాబాద్‌లోని ఎస్పిడి కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో పాల్గొన్నవారిని అరెస్టులు చేయడం తగదని టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ యండి ఖరోద్దిన్, జిల్లా కార్యదర్శి అశోక్‌కుమార్, మునిపల్లి మండల అధ్యక్షులు లక్ష్మణ్‌లు విచారం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యుతంగా తమ హక్కుల సాధన కోసం నిరసన వ్యక్తం చేయడం తప్పా అని వారు ప్రశ్నించారు. పోలీసులు అరెస్టు చేసిన ఎంఐఎస్ కో-ఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్, సిఆర్‌పి, కేజీబివి, సిఆర్టీ, మస్సెంజర్ తదితర సిబ్బందిని టైం స్కేలు ఇవ్వాలని, రెగ్యూలర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, జిల్లా కౌన్సిలర్ గోవర్ధన్, నాయకులు ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 80మందికి డ్రైవింగ్ లెర్నింగ్ లైసెన్సుల అందజేత

**నార్సింగి, ఆగస్టు 16, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో బుధవారం బిజెపి పట్టణ అధ్యక్షుడు శిరణ చంద్రశేఖర్, మండల ఉపాధ్యక్షుడు మైలారం లక్ష్మణ్ ఆధ్వర్యంలో దుబ్బాక శాసనసభ్యులు మాధవనేని రఘునందన్‌రావు ఆదేశానుసారంగా నార్సింగి పట్టణానికి చెందిన 80 మంది యువతీ, యువకులకు డ్రైవింగ్ లర్నింగ్ లైసెన్సులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో యువతీ, యువకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పలు కోర్సులను పరిచయం చేస్తుంది

చేవెళ్ల ఆగస్టు16, ప్రభాతవార్త : గువి గీక్ నెట్‌వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ అనేది హెచ్‌సిఎల్ గ్రూప్ యొక్క ప్రముఖ ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్, ఇది సివిల్ మరియు మెకానికల్ ఇంజనీర్ల కోసం ప్రత్యేకంగా క్రమబద్ధీకరించిన రెండు అద్భుతమైన కంప్యూటర్ -ఎయిడెట్ డిజైన్ (సిఎడి) కోర్సులను పరిచయం చేస్తుంది. ఈ ఇండస్ట్రీ సర్టిఫైడ్ ప్రోగ్రామ్‌లు ఐటిఎం ప్రవర్తక్ మరియు ఆటోడెస్క్‌లచే ఆమోదించబడ్డాయి. అదేవిధంగా తగు పైథాన్ నైపుణాలను ఉపయోగించి రూపొందించిన అత్యాధునికి సిఎడి ఆటోమేషన్‌తో అభ్యాసకులను వారి రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు సన్నద్ధం చేస్తాయి. పలు భాషలో నిమగ్నమయ్యేలా నిజమైన బహుభాషా అభ్యసన అనుభవాన్ని ప్రోత్సహిస్తుంది.

## ఇండ్లుకూలిన బాధితులను ఆదుకుంటాం
### -బిజెపి పల్లెబాటలో బిజెపి నేతలు హామి



మామిడిపల్లి గ్రామంలో పల్లెబాట కార్యక్రమంలో ఇళ్లకూలిన బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న

**నందిగామ ఆగస్టు16,ప్రభాతవార్త :**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయి ఇండ్లు కూలీ నిరాశ్రయులైన బాధిత కుటుంబాలను బుధవారం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు చేగు సుధాకర్ ఆధ్వర్యంలో 50,51,52,53,54 పోలింగ్ భూత్‌లలో పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మామిడిపల్లి ,ఈదులపల్లి గ్రామాలలో వర్షాలకు నష్ట పోయిన బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందేలా పోరాడుతామని బరోసా ఇచ్చా రు.ఈ పల్లెబాట కార్యక్రమాన్ని మండల ఇంచార్జీ అమడపురం నర్సింలు గౌడ్,ముఖ్యఅతిథిగా హాజరు కాగ రణదీర్ గౌడ్,ప్రశాంత్ గౌడ్,ప్రభాకర్ గౌడ్,శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి ఆగస్టు16,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన జాంగిర్ అనారోగ్యంతో మరణించారు.ఈ విష యం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబా నికి తన ఉప్పల ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయలను ఆర్థిక సహా యంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలితా జ్యోత య్య,వార్డు మెంబర్,విఠల్,నర్సింహా,మల్లేష్,వెంకటేష్ యాదవ్, నరేష్,చంద్రయ్య,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గట్టుఇప్పలపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలి



**తలకొండపల్లి ఆగస్టు16,ప్రభాతవార్త :**
గట్టుఇప్పలపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలని గ్రామస్థులు పేర్కొన్నారు.బుధవారం తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లిలో మండల ఏర్పాటు కోసం చేస్తున్న దీక్ష 45వ రోజుకు చేరుకుంది.ఈ దీక్షలో రేణురెడ్డి,పర్వత్ రెడ్డి,మాధవులు, నాగయ్య, దేరంగుల శ్రీశైలం,లక్ష నాయక్,సురేష్,కూర్చున్నారు.ఈ సందర్భం గా గట్టుఇప్పలపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలిని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దామోదర్,కోల రమేష్,శరత్ చంద్ర, ఏదుల రాజు,దేవముని రాములు,లక్ష్మీపతి,పవన్ వాల్మీకి,వడ్డే స్పర్జ స్ రాజు,బొంబాయి రాజు,బొర్ర జంగయ్య,కృష్ణయ్య, అంజయ్య, అయ్యన్న,రంజిత్,జేఏసి నాయకులు గ్రామస్థులు,పాల్గొన్నారు.

## మహా ధర్నాను విజయవంతం చేయాలి



19న ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నా గోడ పత్రికను ఆవిష్కరించిన ఉపాధ్యాయ సంఘం తపస్ ప్రతినిధులు

**శంకర్‌పల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త:**
తపస్ (టిపియుఎస్) ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద ఈ నెల 19న జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని తపస్ శంకర్ పల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంగయ్య, శ్రీనులు పిలుపునిచ్చారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో బుధవారం మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొ న్న జంగయ్య మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశా రు. ఇంకా పిఆర్‌సిని నియమించి 20 శాతం ఐఆర్‌ను వెంటనే ప్రక టించాలని, ప్రతి పాఠశాలలో స్కావెంజర్‌ను నియమించాలని, బదిలీ లు ప్రమోషన్లు చేపట్టాలని, టెట్‌తో పాటు డిస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనకు ఈ నెల 19న ఇందిరాపార్కు వద్ద జరిగే రాష్ట్ర స్థాయి మహాధర్నాలో అధిక సంఖ్య లో ఉపాధ్యాయులు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమం లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉచిత శిబిరాల నిర్వహించడం అభినందనీయం
### -ఇబ్రహీంపట్నం లయన్స్ క్లబ్ అధ్యక్షకార్యదర్శులు శ్రీనివాస్,కె.వి.రమేష్



లయన్ డాక్టర్ సతీష్,ఇందిరాలను సన్మానిస్తున్న ఇబ్రహీంపట్నం లయన్స్ క్లబ్ 320సి సభ్యులు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త:**
ప్రతి ఒక్క నిరుపేదకు వైద్యం అందాలని ఇబ్రహీంపట్నం మున్సి పాలిటీలోని పవన్ సాయి ఆసుపత్రి యాజమాన్యం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలును ఇబ్రహీంపట్నం లయన్స్ క్లబ్ 320సి అధ్యక్షకార్యదర్శులు లయన్ ఇందూరి శ్రీనివాస్,లయన్ కె.వి.రమే ష్ అభినందించారు.బుధవారం ఇబ్రహీంపట్నం లయన్స్ క్లబ్ 320సి ఆధ్వర్యంలో పవన్ సాయి ఆసుపత్రి యాజమాన్యం లయ న్ డాక్టర్ సతీష్,డాక్టర్ ఇందిర దంపతులను గజమాలతో సత్కరిం చారు.వైద్యులు డాక్టర్ తిరుమలేష్,డాక్టర్ జగదీష్,డాక్టర్ భర్గవి రెడ్డిలను శాలువాలతో సన్మానించి అభినందించారు.అనంతరం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ బాలేర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పొగాకు సురేష్‌ని శాలువాతో సన్మానించారు.తన ఎన్ఆర్ఐ స్నేహి తుల ద్వార నిధలు సేకరించి డిజిటల్ బోర్డులను,విద్యార్థులకు పుస్తకాలు,బ్యాగులు అందజేయడం అభినందనీయమని కొనియా డారు.పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన ఒక విద్యార్థికి ఆర్.సి లయన్ శ్యామ్ ప్రసాద్ తన భార్య స్వర్గీయురాలు సీతా కుమారి పేరుమీద గోల్డ్ మెడల్ అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి లయన్ భీంరావు,లయన్ మహేష్‌గౌడ్,లయన్ జగదీష్ అప్ప,లయన్ ఆకుల యాదగిరి,లయన్ శశిధర్,లయన్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్ ముందు బిజెపి ధర్నా

**కొందుర్గు, ఆగస్టు 16, (ప్రభాతవార్త) :** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గత 9 సంవత్సరాల పరిపాలనలో ఇచ్చిన హామీలను నేరవేర్చకుం డా తెలంగాణ ప్రజలను మోసం చేయటాన్ని నిరసిస్తూ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని నేడు 17వ తేదిన స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కోమరబండ శ్రీశైలం తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు రుణమాఫీ కాని రైతులు, దళిత బంధు, నిరుద్యోగ భృతి, కొత్త ఫించన్లు, కొత్త రేషన్ కార్డులు రాని వారందరూ సకాలంలో వచ్చి ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయం



వాజ్‌పేయ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు.

**షాద్‌నగర్, ఆగస్టు 16, (ప్రభాతవార్త) :** భారతదేశ మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్‌పేయ్ వర్ధంతి సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం ఆ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు అటల్ బీహారి వాజ్‌పేయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... భారతదేశ అభివృద్ధికి అటల్ జీ చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని ఆయన కొనియాడారు. అయో ధ్యలో రామ మందిరం నిర్మాణం కోసం విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ కార్య కర్తలు కలిసి చేపట్టిన రామజన్మ భూమి మందిరం ఉద్యమానికి వాజ్‌పేయ్ గలా న్ని ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఆయన అడుగుజాడల్లోనే భారత దేశ అభివృద్ధి కోసం నేటి ప్రధాని నరేంద్రమోడీ పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ, శ్రీనివాస్, చెట్ల వెంకటేష్, మురళీ, లక్ష్మీకాంత్‌రెడ్డి, బాల్‌రాజజ్, సాయిగౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



అటల్ బిహారి వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

**షాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** మాతృభూమి కోసం తన జీవితాన్ని అంకి తం చేసి దేశాభివృద్ధికి బాటలు వేసిన మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారి వాజ్‌పేయి చేసిన సేవలు చిరస్మరణీయమని బీజేపీమండల అధ్యక్షులు కిరణ్ తెలిపారు. వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా బుధవారం షాబాద్‌లో పార్టీ కార్యాల యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రపంచానికి భారత దేశ శక్తిని చూపిం చి, దేశాభివృద్ధికి బాటలు వేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. దేశానికి ఆయ న చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మాణయ్య, మండల అధ్య క్షులు శ్రీశైలం, నాయకులు రవీందర్‌రెడ్డి, రవిచారి, విక్రమ్‌రెడ్డి, వినయ్, మల్లి ఖార్జున్, అనంతం తదితరులు ఉన్నారు.

# శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాల వద్ద విద్యార్థుల ఆందోళనతో తీవ్ర ఉద్రిక్తత

### -విద్యార్థుల జీవితాలతో ఆటాలాడుకుంటున్న కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



పోచారం మున్సిపల్ యంనంపేట్ శ్రీ నిధి కళాశాల వద్ద ఆందోళన చేపట్టిన విద్యార్థులను సముదాయిస్తున్న సీఐ అశోక్ రెడ్డి.

**మట్‌కేసర్ రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త:**
గుర్తింపు పొందకుండానే శ్రీనిధి యూనివర్శిటీ పేరున అడ్మిషన్లు ఇచ్చిన విద్యార్థు లకు న్యాయం చేయాలని కోరుతూ మారోమారు విద్యార్థులు కళాశాల వద్ద బుధ వారం ఆందోళనకు చేపట్టారు. దీంతో కళాశాల వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోచారం మున్సిపల్ యంనంపేట్‌లో గల శ్రీ నిధి ఇంజినీరింగ్ కళాశాల వారు తమ కళాశాల యూనివర్శిటీగా అనుమతి పొందిందని చెప్పి 2022 2023 విద్యా సంవత్సరానికి కళాశాలలో మేనేజ్‌మెంటు కోటా ద్వారా అడ్మిషన్లు ఇచ్చా రు. కాగా కళాశాలకు యూనివర్శిటీ అనుమతి పొందలేదు. ఈ విషయమై తెలుసుకున్న విద్యార్థులు తమను మోసం చేసిందని న్యాయం చేయాలని గత కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నారు. అడ్మిషన్లు పొందిన 291 మంది విద్యా ర్థులకు న్యాయం చేస్తామని కళాశాల యాజమాన్యం విధించిన గడువు ఆగస్టు 15 వ తేది ముగియడంతో బాధిత విద్యార్థులు తమ తల్లితండ్రులతో కలిసి కళాశాల వద్దకు చేరుకున్నారు. దీంతో కళాశాల యాజమాన్యం విద్యార్థులను గేటు వద్ద



శ్రీ నిధి కళాశాల గేటువద్ద ఆందోళన చేస్తున్న బాధిత విద్యార్థులతో పాటు వారి తల్లితండ్రులు.

సెక్యూరిటీ సిబ్బందితో అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. దీంతో పెద్ద ఎత్తున విద్యార్థులు కళాశాల యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. యూనివర్శిటీ అనుమతి పొందకుండానే అనుమతి ఉన్నట్లు అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వం సూచించిన కళాశాల యాజమాన్యం పట్టించుకోవడం లేదని బాధిత విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యం విధించిన గడువు ముగిసిందని వెంటనే తమకు న్యాయం చేయా లని విద్యార్థులు డిమాండ్ చేశారు. తమకు న్యాయం చేయడం లేదని ఓ విద్యార్థి కళాశాల భవంతిపైకి వెళ్లి ఆత్మహత్యయత్నానికి పాల్పడగా తోటి విద్యార్థులతో పాటు పోలీసులు అడ్డుకుని సదరు విద్యార్థిని శాంతింపజేశారు. దీంతో కోప్రోది క్తులైన విద్యార్థులు కళాశాల కార్యాలయంలోకి ప్రవేశించి ఫర్నీచర్ ధ్వంసం చేశారు. దీంతో పోలీసులు అడ్డుకుని ఆందోళన చేపట్టిన విద్యార్థులను శాంతింప జేసి వారిని అక్కడి నుండి పంపించివేయడంతో గొడవ సద్దుమణిగింది. ఈ విష యమై కళాశాల డైరెక్టర్ మాట్లాడుతూ అతి తొందరలోనే విద్యార్థులకు న్యాయం చేస్తామని ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. పోచారం ఐటీ కారిడార్ సీఐ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళనకారులను చెదరగొట్టారు. విద్యార్థులకు మద్దతు గా పలు విద్యార్థి సంఘాలు పాల్గొని సంఘీభావం తెలిపాయి. కళాశాల యాజ మాన్య నిర్లక్ష్యవైఖరి వల్ల నష్టపోయిన విద్యార్థులకు న్యాయం జరిగేంతవరకు ఉద్యమిస్తామని పలు విద్యార్థి సంఘాల ప్రతినిధులు వెల్లడించారు.

# రాజకీయంగా మహిళలు ముందుకు రావాలి

### -మహిళ కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ అబ్జర్వర్ తెరిసా ఫ్రాన్సిస్

**చేవెళ్ళ, ఆగస్టు 16, ప్రభాతవార్త**
మహిళలు రాజకీయంగా చైతన్యవంతం కావాలని, ఎన్నికల్లో పోటికి మహిళలు ముందుకు రావాలని మహిళ కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ అబ్జర్వర్ తెరిసా ఫ్రాన్సిస్ పిలుపునిచ్చారు.బుధవారం చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాయలంలో మహిళ కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ అబ్జర్వర్ తెరిసా ఫ్రాన్సిస్ మాట్లాడుతూ మహిళలు రాజకీ యంగా రాణించాలని, కాంగ్రెస్ పార్టీ బలోపేతనంకు మహిళలు పాటుపడాలన్నా రు.రాజకీయంగా మహిళలకు 50 శాతం రిజర్వేషన్‌లనుర ప్రభుత్వాలు కల్పించా యని, ఇందుకు మహిళలు పోటీకి ముందుకు రావాలన్నారు. ప్రజలకు సేవలు చేసేందుకు మహిళలు ఎప్పుడు ముందుంటారన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలలన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సదాల క్ష్మీ సమక్ష్యంలో చేవెళ్ల నియోజవర్గ మహిళ అధ్యక్షురాలుగా బండారు శైలజ ఆగిరెడ్డి, మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా దేవర సమతవెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా స్వరూప, పుష్పలత, గుడిపల్లి గీత, సంయుక్త కార్యద ర్శులుగా శోభ, మద్దెల స్వాతి, కోశాదికారిగా మల్గారి సుజాత, ముడిమ్యాల గ్రామ కమిటి అధ్యక్షురాలుగా గోనే సరితాప్రతాప్‌రెడ్డి, గుండాల గ్రామ కమిటి



చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాయలంలో మహిళ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మహిళ కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ అబ్జర్వర్ తెరిసా ఫ్రాన్సిస్

మహిళ అధ్యక్షురాలుగా నక్క మాలతీబుచ్చిరెడ్డి,దామరిగిద్ద గ్రామ కమిటి మహిళ అధ్యక్షురాలుగా రెడ్డిశెట్టి లావణ్యమదుసూదన్‌గుప్తాలను నూతన కమిటిని ఎన్ను కున్నారు.ఈ కార్యక్రమంలో మహిళ మెంబర్‌లు వార్డు సభ్యులు జూకన్నగారి స్వాతి శ్రీకాంత్‌రెడ్డి, కాసుల శీల సురేష్‌గౌడ్, మహిళ నాయకురాలు సాకలి దేవమ్మ, సలీమా, జాంగిర్‌బీ, చంద్రకళ, అరుణమ్మ, లతా, రాధా, అనిత తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల రేసింగ్‌కు పాల్పడితే చర్యలు
### -జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**వికారాబాద్,ఆగష్టు 16, ప్రభాతవార్త:**
బైక్, కార్ రేసింగ్ లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి హెచ్చరించారు. అనంతగిరి హిల్స్ ప్రాంతంలో కొందరు యువకులు మంగళవారం బైక్ రేసింగ్, కార్ రేసింగ్ చేసిన విషయం ఎస్పీ దృష్టికి రావడంతో ఆయన స్పందించారు. ఈ విషయమై ఎస్పీ మాట్లాడుతూ, సీసీటీవీ కెమెరాల ద్వారా అట్టి వాహనాలు, అట్టి యువకులపైన దర్యాప్తు చేసి చర్యలు తీసు కుంటామని తెలిపారు. పోలీస్ అధికారులు, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో అనంతగిరి ప్రాంతంలో పోలిసింగ్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతగిరి హిల్స్ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని, ఇతర ప్రాంతాల నుంచి పర్యాటకులు వారాంతంలో, సెలవు దినాల్లో అధిక సంఖ్యలో వస్తుంటారని, వారికి అనుగుణంగా అనంతగిరి ప్రాంతాల్లో మరింత పెట్రోలింగ్ ు బలోపేతం చేస్తా మని తెలిపారు. ప్రజలకు,పర్యాటకులకు హాని కలిగించే విధంగా ఎవరైనా యువకులు అనంతగిరి హిల్స్ ప్రాంతంలో, వికారాబాద్ జిల్లా పరిధిలో బైక్ రేసింగ్, కార్ రేసింగ్ నిర్వహిస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లా లో ఎక్కడైనా ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగితే వెంటనే డయల్ 100, సంబం ధిత పోలీస్ అధికారులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## కడ్తాల్‌లో హెల్మెట్‌పై అవగాహన

**కడ్తాల్,ఆగస్టు 16 ప్రభాతవార్త :** వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని కడ్తాల్ ఎస్సై హరిశం కర్‌గౌడ్ అన్నారు. బుధవారం కడ్తాల్ పట్టణంలో ఆయన వాహనదారులకు హెల్మెట్ వాడకం వలన కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వద్దని వార న్నారు. గతవారం రోజుల క్రితం రెండు ప్రమాదాలు జరిగి ముగ్గురు వ్యక్తులు చనిపో యారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని ఎస్సై హరిశంకర్‌గౌడ్ సూచించారు.



హెల్మెట్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్సై హరిశంకర్‌గౌడ్

## గుండ్లపోచంపల్లిలో అక్రమ కట్టడాలను కూల్చివేసిన అధికారులు



అక్రమ కట్టడాలను జేసిబి సహాయంతో తొలగిస్తున్న అధికారులు

**మేడ్చల్, ఆగస్టు 16, ప్రభాతవార్త :**
మేడ్చల్ మండల రెవెన్యూ పరిధిలోని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో వెలిసిన అక్రమ కట్టడాలను అధికారులు బుధవారం కూల్చివేశారు. మున్సి పల్ పరిధి సర్వేనెంబర్ 537 పార్టులో ఉన్న చెరువు ఎఫ్‌టీఎల్ స్థలంలో ఇటీవల అక్రమ నిర్మాణాలు చోటు చేసుకోవడంతో రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేసి కేసు సైతం నమోదు చేశారు. అక్రమదారులు స్పం దించకపోవడంతో బుధవారం రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు మున్సిపల్ సిబ్బంది సహకారంతో మూడు అక్రమ కట్టడాలను తొలగించారు. ఈ కార్యక్ర మంలో డీఈ సురేష్, ఏఈ నికేష్ కుమార్, ఆర్ఐ చంద్రకాంత్, వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ ఇర్షాద్,మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాలి
### -గ్రామాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలి
### -జిల్లా పంచాయతీ అధికారి తరుణ్‌కుమార్

**పెద్దేముల్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** ప్రధాన రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి తరుణ్‌కుమార్ అన్నారు. గురువారం బంటారం నుంచి తాండూరు పట్టణానికి ప్రిన్సిపాల్ సెక్రటరి రానున్న సందర్భంగా ఆ మార్గములో బుధ వారం మండలంలోని పెద్దేముల్,బుద్దారం, గాజీపూర్, కందనెల్లితాండా గ్రా మాలను డిఎల్‌పిఓ శంకర్‌నాయక్‌తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డిపిఓ తరుణ్‌కుమార్ మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో ఉం చుకొని గ్రామాలలో చెత్తచెదారం ఉంచకుండా వీధులన్ని పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. రోడ్డు పక్కన, గ్రామ నడి వీదులలో పెం



బుద్దారంలో మాట్లాడుతున్న డిపిఓ తరుణ్‌కుమార్

టగుంతలు ఉండకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. మురుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ లక్ష్మప్ప, ఆయా గ్రామాల సర్పం చ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ నాయబ్ తహసీల్దార్‌గా రాజశేఖర్ రెడ్డి



ఉత్తమ నాయబ్ తహశీల్దార్‌గా ప్రశంశ పత్రం అందుకుంటున్న రాజశేకర్‌రెడ్డి

**మాడ్గుల,ఆగస్టు16,ప్రభాతవార్త:-**
మాడ్గుల మండల నాయబ్ తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న వావిళ్ల రాజశేఖర్‌రెడ్డికి 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా మంత్రి సబిత ఇంద్రారెడి,జిల్లా కలెక్టర్ హరీష్ చేతులమీదుగా ఉత్తమ నాయబ్ తహశీల్దార్‌గా ప్రశంశ పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా వావిళ్ల రాజశేకర్‌రెడ్డి మాట్లా డుతూ ప్రభుత్వం తమ సేవలను గుర్తించి ఉత్తమ నాయబ్‌తహశీల్దార్‌గా ఎన్నిక చేయడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు.

## షర్మిలకు ఇండియన్ బుక్ ఆఫ్ అవార్డు రావడం చాలా సంతోషం
### - వైఎస్సార్‌టీపీ షాద్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం

**షాద్‌నగర్, ఆగస్టు 16, (ప్రభాతవార్త) :**
స్వాతంత్ర్య దినోత్సవం నాడే వైఎస్సార్ టీపీ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల మ్మకు ఇండియాన్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు కల్పిస్తున్నట్లు ఆ సంస్థ వెల్లడిం చడం చాలా సంతోషంగా ఉందని వైఎస్సార్ టీపీ పార్టీ షాద్‌నగర్ నియోజ కవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం స్థానిక మీడియాతో మాట్లాడుతూ... స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలతో ఆయన అడుగుజాడల్లో నడుస్తూ తెలంగాణ రాష్ట్రంలో రాజకీయపార్టీ విప్లవం సృష్టించిన వైఎస్ షర్మిలమ్మ తండ్రికి దగ్గ తనయగా రాష్ట్రం మొత్తం పాదయాత్ర చేస్తూ సుమారు 3800 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేసుకోవడం నిజంగా గర్వకారణమని ఆయన కొనియా డారు. తండ్రిలానే పేదల కష్టాలు తెలుసుకుంటూ తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకుంటున్న షర్మిలమ్మ పాదయాత్రను గుర్తించిన ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ అవార్డును స్వాతంత్ర్య దినోత్సవం రోజునే ఇవ్వడం చాలా అభి నందనీయ మని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 3800 కిలోమీటర్ల పాద యాత్ర పూర్తి చేసిన మొట్టమొదటి మహిళగా షర్మిలమ్మ రికార్డులు సృష్టిం చిందని అన్నారు. నమ్ముకున్న వారికి అండగా నిలుస్తున్న షర్మిలమ్మ ఇలాంటి అవార్డులు, రివార్డులు మరెన్నో సాధించి ఉన్నతమైన స్థానంలో నిలబడాలని ఆయన ఆకాంక్షించారు. షర్మిలమ్మ వెంటే తాము నడుస్తామని, వైఎస్సార్ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని ఎం.డి.ఇబ్రహీం అన్నారు.

## ఎస్ఐగా ఎంపికైన తేజశ్రీకి అభినందనలు



పోలీసు శాఖలో ఎస్ఐగా ఉద్యోగం పొందిన తేజశ్రీకి అభినందనలు తెలిపిన శంకర్‌పల్లి టీచర్స్ కాలనీ ప్రెసిడెంట్ తొండ యాదయ్య, తదితరులు

**శంకర్‌పల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ)గా తేజశ్రీ ఉద్యోగం పొందడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. శంకర్‌పల్లి టీచర్స్ కాలనీ ప్రెసిడెంట్ తొండ యాదయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భం గా రిటైర్డు ఉపాధ్యాయుడు టి.సంజీవరావు కుమార్తె తేజశ్రీని వారి నివాసం లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నాగయ్య, ప్రధాన కార్యదర్శి నర్సింలు, సంయుక్త కార్యదర్శి నాగేష్ బాబు, సలహాదా రులు బి.సంజీవ, మిట్టలయ్య, అజాం, రాజు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అండగా నిలిచిన జడ్పిటిసి



కుటుంబానికి ఆర్థిక సాయం అ ందజేస్తున్న జడ్పీటీసీ

**కొత్తూర్, ఆగస్టు 16. ప్రభాతవార్త :**
కొత్తూర్ మండలంలోని కొడిచెర్ల గ్రామ పంచాయతీ పరిధిలో గల ఖాజీగూడ తండాకు చెందిన రాంజీ గత కొంతకాలం క్రితం ప్రమాదవశాత్తు నీటి సంపు లో పడి ప్రాణాలు వదిలాడు. అయన అంత్యక్రియాల్లో జడ్పీటీసీ పాల్గొని కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించి వారి పిల్లల చదువులకు సహకారం అందిస్తానని భరోసా కల్పించారు. ఆ నిరుపేద కుటుంబం ఇంటి పెద్ద దిక్కును కోల్పోయింది. తన ఇద్దరు కూతుర్లను ఒక కుమారున్ని పోషిం చుకోవడానికి ఆ తల్లి అష్టాకష్టాలు పడుతున్న నేపథ్యంలో జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ జన్మదిన సందర్భంగా వారి కుటుంబానికి రూ.50 వేలు అందజేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయాదవ్, సర్పంచ్ సంతోష్‌నాయక్, ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, నాయకులు మోహన్‌నాయక్, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు శ్రీశైలం, జంగయ్యయాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ ఎమ్మె అజయ్ తదితరులు ఉన్నారు.

## గాలిగూడలో బిజెపి పల్లెబాట



గాలిగూడ గ్రామంలో పర్యటిస్తున్న కమ్మరి భూపాలచారి

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 16,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గాలిగూడ గ్రామంలో బీజెపి పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హాయమంలో అన్ని సమస్యలే ఉన్నాయని అన్నారు. గ్రామాల, ప్రజల సమస్యలను పరిష్కరించ డంతో ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వ నిధులుగా గొప్పలు చెప్పుకుంటునారని అన్నారు. కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, భీమయ్య, లింగం, రాజు, నర్సింహులు. బాల రాజు, శ్రీను, వెంకటేస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో కొనసాగుతున్న గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన



దరఖాస్తులను పరిశీలిస్తున్న అధికారులు

**బొంరాస్‌పేట్, ఆగస్టు16, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఇల్లులేని నిరుపేదల కోసం గృహలక్ష్మి పథకం ద్వార ఇంటి నిర్మాణం కోసం 3లక్షల రూపాయాలను అందించేందుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆదేశాలు ఇవ్వడంతో బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా నిరుపేదలు దరఖాస్తులను అందించడం జరిగింది. వచ్చిన దరఖాస్తుల పరిశీలన కోసం అధికారులు బృందాలుగా ఏర్పాటుచేసుకొని గ్రామాల్లోకి వెళ్ళి దరఖాస్తుదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రెవేన్యూ, పంచాయతీ, మహిళసమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

### ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న సమగ్రశిక్షా ఉద్యోగులు

**బొంరాస్‌పేట్, ఆగస్టు16, ప్రభాతవార్త :** తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని సమగ్రశిక్షా ఉద్యోగులు ఆందోళన హైదరాబాద్‌లోని స్కూల్ ఎడ్యుకేషన్ కార్యలయం ముట్టడి కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని సమ్మశిక్షా ఉద్యోగులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 27వేల మంది ఉద్యోగులు సమగ్రశిక్షా పనిచేస్తున్నారని ప్రభుత్వం తమను వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. మినిమం స్కెల్ అమలు చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించి హెల్త్ ఇస్సూరేన్స్ ఇవ్వాలన్నారు. ఈ ముట్టడి కార్యక్రమంకు మండలకు చెందిన ఉద్యోగులు నర్సిములు, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న గౌడసంఘం నాయకులు.

**బొంరాస్‌పేట్, ఆగస్టు16, ప్రభాతవార్త :** కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ మురళి కృష్ణగౌడ్ ముఖ్య అతిథులుగా హజరై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ చేయడం జరుగుతుందని గౌడ సంఘం నాయకులు తెలిపారు. మండల పరిధిలోని తుంకిమెట్ల గ్రామంలో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఈ నెల 18వ తేది శుక్రవారం ఉదయం 11గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంకు గౌడ బంధువులు, సోదరులు, పెద్దలు అధికసంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని మండల గౌడ సంఘం అధ్యక్షులు శేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆశోక్‌గౌడ్, కోశాధికారి వెంకటయ్య కోరారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు కొండంత అండ



ఎల్‌ఓసి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**బొంరాస్‌పేట్, ఆగస్టు16, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి నివాసంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందించారు. సీఎం రిలీఫ్‌ఫండ్ నిరుపేదలకు కొదంత అండ అన్నారు. బొంరాస్‌పేట్ మండలం లింగన్‌పల్లి గ్రామానికి చెందిన కాశప్ప తండ్రి అంజిలప్పకు 80వేల రూపాయల ఎల్‌ఓసి చెక్కును ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎఎన్‌ఎంల వినూత్న నిరసన



**తాండూరు టౌన్ ఆగస్టు16, ప్రభాతవార్త :** తెలంగాణ యునెటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తాండూరు పట్టణంలో కాంట్రాక్టు ఏఎన్‌ఎంల 2వ రోజు సమ్మె చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌ఎంల కోసం ఇచ్చిన పోస్టుల భర్తీ నోటిఫికేషన్ రద్దు చేసి ఖాళీ పోస్టుల్లో కాంట్రాక్ట్ వారిని సీనియార్టీ ప్రకారంగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నఅధికారులకు వినతిపత్రాలు అందజేశామని అన్నారు. కాంట్రాక్టు ఎన్‌ఎంలను వెంటనే రెగ్యులర్ చేయాలని లేనిచో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు ఎఎన్‌ఎంల జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటమ్మ, తాండూరు డివిజన్ అధ్యక్షుడు శాంత ఉపాధ్యక్షుడు రాజ్యలక్ష్మీ, మల్లమ్మ, కవిత రోజా, వెంకటమ్మ, కోశాధికారి భారతి, ప్రధాన కార్యదర్శి సుమలత, ప్రచార కార్యదర్శి పుష్ప నిర్మల కేవై దేవి, మహదేవి పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో జింకకు గాయాలు

**వికారాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** జింక పై కుక్కలు దాడి చేసి గాయ పరిచిన సంఘటన వికారాబాద్ మున్సిపల్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మున్సిపల్ పరిధిలోని అనంతగిరి శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఓ జింక సంచరిస్తుండగా, వీధి కుక్కలు జింకపై దాడి చేసి గాయపరిచాయి. ఇగమనించిన స్థానికులు వీధి కుక్కలను బెదిరించి జింకను కాపాడారు. స్థానిక అటవీ శాఖ అధికారులు గాయాలపాలైన జింకను చికిత్స నిమిత్తం పశు వైద్యాసుపత్రికి తీసుకెళ్ళారు.



గాయపడ్డ జింకను పశు వైద్యాసుపత్రికి తీసుకెళ్తున్న అటవీశాఖ అధికారులు

# తాగిన మత్తులో విద్యుత్ సరాఫర నిలిపివేత..

**-వీరన్నపేట ఆపరేటర్ నర్సింహా నిర్వాకం**
**-నర్సింహా విధుల్లో ఉంటే గ్రామాల అంధకారంలో ఉండాల్సిందే**
**-చర్యలు తీసుకోవాలని కోరుతున్న వినియోగదారులు**
**-మద్యం శ్వాస పరీక్షలో నర్సింహాకు 202 రీడింగ్**

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 16, (ప్రభాతవార్త):** విధులు ఉంటేనేమి లేకుంటేనేమి..నేనైతే తాగుతా తాగినప్పుడు నా ఇష్టం వచ్చినట్లు తూగుతా అవసరమైతే సబ్ స్టేషన్‌లో విద్యుత్‌ను నిలిపివేస్తా.. నన్నేవరు అడుగుతారు అంటు ఓ సబ్‌స్టేషన్ ఆజరేటర్ తాగిన మత్తులో గ్రామస్తులు, విద్యుత్ వినియోగ దారులపై విరుచుకుపడ్డ తీరు ఇది. ఈ సంఘటన జిల్లెడు చౌదరి గూడ మండలంలోని వీరన్నపేట సబ్‌స్టేషన్‌లో అద్దం పట్టినట్టు కనిపించింది. సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న నర్సింహా ఆపరేటర్ రెండు రోజులుగా విధులు నిర్వహిస్తున్నాడు. రాత్రి తొమ్మిది అయ్యిందంటే చాలు తప్ప తాగడం పడుకోవడమే ఆయన డ్యూటిగా మారింది. ఈ క్రమంలో చుట్టుపక్క గ్రామస్తులు రెండు రోజులు వరుసగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడం, ఫోన్ చేస్తే సమాదానం ఇవ్వకపోవడంతో సబ్‌స్టేషన్‌కు చేరుకుని ఆందోళనకు దిగారు. గంటల తరబడి విద్యుత్ అంతరాయం ఎంటని ఆసరేటర్‌ను నిలదీశారు. దీనికి ఆపరేటర్ ఫోన్ సైలెన్స్‌లో పడిందని సమాదానం ఇచ్చాడు. ఈ విషయమై స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు సబ్‌స్టేసన్‌కు చేరుకుని అక్కడ విధులు నిర్వహిస్తున్న నర్సింహుకు మద్యం స్వాస పరీక్ష నిర్వహించారు. ఇందులో 202 పాయింట్ల మత్తులో ఉన్నట్లు వారు గుర్తించారు. ఈ విషయమై విద్యుత్ ఏఈ రవికుమార్‌కు వివరణ కోరగా విధుల పట్ల నిర్లక్షం వహించి మద్యం సేవించి విధులు నిర్వహించిన నర్సింహాకు మెమూ జారి చేస్తున్నట్లు తెలిపారు.



వీరన్నపేట సబ్‌స్టేషన్



నర్సింహాకు మద్యం శ్వాస పరీక్ష నిర్వహిస్తున్న పోలీసులు

# తల్లి రుణం తీర్చుకునే బాధ్యత తెలంగాణది

**-అన్ని వర్గాలకు సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం**
**-బూత్ లేవెల్ ఏజంట్ల సమావేశంలో వీర్లపల్లి శంకర్**



నందిగామలో కాంగ్రెస్ భూత్ లెవల్ ఎజంట్ల సమావేశంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

**నందిగామ ఆగస్టు16, ప్రభాతవార్త :** తెలంగాణ ఏర్పాటుకు కృషి చేసిన తల్లి రుణం తీర్చుకునే బాధ్యత తెలంగాణ ప్రజలపై ఉందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం నందిగామ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు, కొత్తూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన భూత్ లెవల్ ఎజట్ల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడారు...తెలంగాణ కోసం త్యాగాలు ప్రజలు చేస్తే సిఎం కెసిఆర్ కుటుంబ సభ్యులు భోగాలు అనుభవిస్తున్నారని ఎద్దేవ చేశారు. ఎన్నికల్లో యువత దే కీలక పాత్రం అని రాబోయే ఎన్నికల్లో యువకార్యకర్తలు సైనికులా పని చేయాలని సూచించారు. బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయి ఉన్నారని అవినీతిమయమైన బీఆర్‌ఎస్ దుర్మార్గపు పాలనను అంతమొందించాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. నిరోద్యగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నో మాయ మాటలు చెప్పి, అధికారంలోకి వచ్చిన బిఆర్‌ఎస్ ప్రభుత్వం యువతను మోసం చేసిందన్నారు. అంతకు ముందు భూత్ లెవల్ ఎజెంట్లకు ఎన్నికల ఓటర్ల నియామావళి, ఎజెంట్లు పాటించాల్సిన ప్రక్రియను వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బాబర్ అలీ ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జితేందర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, బాల్ రాజ్ గౌడ్, కాంగ్రెస్ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రాపాల్ రెడ్డి, మెక్కొండ కుమార్ గౌడ్, నాయకులు పిట్టెల రాములు .బి.జంగయ్య గౌడ్, ఎపూరి ఆనందం, రూప్‌సింగ్ , పాత్లవత్ శ్రీను నాయక్, జ్ఞానేశ్వర్, బొమ్మగల నర్సింలు, జి.శ్రీశైలం, పసుల బుచ్చయ్య, బుగ్గ శ్రావణ్, రాజ శేఖర్ , చెన్నయ్య, తీగాపూర్ ఆంజనేయులు, తడకల జంగయ్య, దేపల్లే శ్రీశైలం గౌడ్, సి. యాదయ్య, తీగాపూర్ ప్రభులింగం, దేపల్లె మల్లేష్, ఉమ్మడి నందిగామ -కొత్తూరు మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# మహిళ భద్రతే పోలీసుల లక్ష్యం

**-సైబర్ నేరాలపై అవగాహన అవసరం**
**-చేవెళ్ల సిఐ లక్ష్మారెడ్డి వెల్లడి**

**చేవెళ్ళ, ఆగస్టు 16, ప్రభాతవార్త** మహిళల భద్రతే పోలీసులు లక్ష్యంగా పని చేస్తున్నారని చేవెళ్ల సిఐ లక్ష్మారెడ్డి అన్నారు. సైబారాబాద్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర అదేశాను సారం బుదవారం చేవెళ్ల మండల కేంద్రంలోని సత్యసాయి గ్రామర్ హై స్కూల్‌లో విద్యార్డులకు షీటీమ్స్, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, మహిళల, పిల్లల భద్రతపై పోలీసులు అవగాహన సదస్సును నిర్వహించారు. మహిళల భద్రతకు పోలీసులు చేస్తున్న చర్యలపై పోలీస్ కళాబృందాలు ఆట, పాటలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చేవెళ్ల సిఐ లక్ష్మారెడ్డిప్రజల భద్రతకు నిరంతరం పాటుపడుతున్నామని, నేరాల అదుపునకు పాటుపడుతున్న పోలీసులకు సహకరించాలన్నారు. ప్రజలకు ఏ అదపద ఉన్న ఎంతో నమ్మకంతో ముందుగా పోలీసులను సంప్రదిస్తారని, పోలీసులు ఇందుకు సకాలంలో స్పందించి న్యాయం చేస్తున్నామన్నారు. సోషల్ మిడియాలో అసత్య ప్రకటనలు చేస్తే చర్యలు తప్పవన్నారు. ఫోన్‌లతో మంచి చేడులు రెండు ఉంటాయని, విద్యార్డులు మంచిని మాత్రమే ఎంచుకోవాలన్నారు. మహిళలు ఫేస్‌బుక్‌తో, ఇన్స్‌స్ట్రాగ్రామ్‌లతో జాగ్రత్తగా ఉండాలన్నారు. పిల్లలు మంచి చేడులు తెలసుకోవాలన్నారు. మహిళలకు, విద్యార్డులకు ఏమైన ఇబ్బందులుంటే ఫోన్ నంబర్ 9490617444కు పిర్యాదు చేయాలని, వాట్స్ ఆప్‌లో కూడ తమ ఇబ్బందులను తెలిపాలన్నారు. అపదలో ఉన్నప్పుడు ఏవరైన 100ను డయల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల షీటీం సిబ్బంది మల్లేష్, రవీందర్, రేష్మ, వైద్యనాద్, పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, సిబ్బంది శ్రీనివాస్, వెంకటేష్, రాజు, సుదర్శన్, రజిత, చేవెళ్ల సర్కిల్ చైల్డ్ హెల్ప్‌లైన్ ఇంచార్జి సబితా తదితరులు పాల్గొన్నారు.




చేవెళ్లలోని సత్యసాయి గ్రామర్ హై స్కూల్‌లో షీటీమ్స్ పై నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న చేవెళ్ల సిఐ లక్ష్మారెడ్డి

## యాదాద్రికి బస్సును పునరుద్ధరించండి సారూ...

**కొందుర్గు, ఆగస్టు 16, (ప్రభాతవార్త) :** తెలంగాణాలోని ప్రసిద్ది చెందిన యాదాద్రికి బస్సు సౌకర్యం పునరుద్దరించాలనని ప్రయాణీకులు, స్థానికులు కోరుతున్నారు. పూర్వం రంగారెడ్డి జిల్లా ప్రస్తుతం వికారాబాద్ జిల్లాలోని పరిగి డిపో నుంచి గత 30 సంవత్సరాల నుంచి షాద్‌నగర్, హైదరాబాద్ పట్టణాల మీదుగా యాదగిరి గుట్టకు ప్రతి రోజు రెండు ట్రిప్పులు ఆర్డీనరి బస్సులను నడిపేవారని ఆ బస్సులు పుణ్యక్షేత్రానికి వెళ్లిరావడానికి ఎంతో సౌకర్యంగా ఉండేదని పలు గ్రామాల ప్రజలు తెలిపారు. ఆర్టీసీ సంస్థ గత నాలుగు సంవత్సరాల క్రితం ఆకస్మాత్తుగా ఎందుకు ఆ బస్సులను రద్దుచేశారో తెలియదు కాని, తమకు మాత్రం చాలా ఇబ్బందుల ను ఎదుర్కొంటున్నామని ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు ఈ అంశాన్ని పరిశీలిలంచి బస్సులను మళ్లీ పునర్దరించాలని వారు కోరుతున్నారు.

### పొద్దుటూరు జడ్‌పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి

**శంకర్‌పల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త:** ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న పొద్దుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జంగయ్యపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. పొద్దుటూరులో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ సర్పంచ్ అయిన తనకు సమాచారం ఇవ్వకుండా, లెక్క చేయకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడం తగదని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున పిల్లలకు ఉత్సవాలు నిర్వహించకుండా జెండా ఎగురవేసి పంపించడంపై మండిపడ్డారు. విద్యార్థులకు స్వీట్లు ఇవ్వకుండా, మీటింగ్ నిర్వహించకుండా ఇంటికి పంపించి వేశాడని ఆయన ఆరోపించారు. ప్రధానోపాధ్యాయుడు జంగయ్య వ్యవహార శైలిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## టిడిపి హయాంలోనే రైతులు-ప్రజలు సుభిక్షం

**-టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింలు**



నర్సప్పగూడలో టిడిపి గ్రామ కో ఆర్డినేషన్ కమిటీని నియమిస్తున్న టిడిపి ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింలు

**నందిగామ ఆగస్టు16, ప్రభాతవార్త :** ప్రజలే దేవుళ్లుగా పార్టీయే దేవాలయంగా భావించి అన్ని వర్గాల ప్రజల జీవితాలో వెలుగులు నింపిన దివంగత మాజీ ఉమ్మడి రాష్ట్రాల ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకుడు ఎన్. టి. రామరావుకే దక్కుతుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి , మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు అన్నారు. బుధవారం నందిగామ మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు జిల్లెల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో నర్సప్పగూడ, నందిగామ గ్రామాలలో జరిగిన గ్రామ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు...అభివృద్ధి సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రదాత మాజీ ముఖ్యమంత్ర చంద్రబాబు నాయుడు హయాంలో చేపట్టిన విజన్ 2020 తరహాలోనే విజన్ 2047కు రూపకల్పన చేశారన్నారు. జన్మభూమి, ప్రజల వద్దకు పాలన అక్షరకిరణం, మహిళా సాధికారత, క్లీన్ అండ్ గ్రీన్ , వన సంరక్షణ యజ్ఞం వంటి వినూత్న పథకాలను చేర్చి అభివృద్ధికి దిక్సూచిగా విజన్ 2047కు శ్రీకారం చుట్టారన్నారు. పార్టీకి యువతే వెన్నుదన్ను అని, టిడిపి పూర్వవైభవానికి యువ కార్యకర్తలు సన్నదం కావాలని పిలుపునిచ్చారు. తెలుగు జాతీ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన ఎన్‌టిఆర్ వంటి మహానీయుని అడుగు జాడలో నడవాలని సూచించారు. సమావేశంలో గ్రామ కో ఆర్డినేషన్ కమిటీని 21 మంది కార్యకర్తలతో నియమించారు. ఈ కమిటీలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఎ.నర్సింలు, బంటారం రాములు, ఎంకిర్యాల నర్సింలు, కొడిచెర్ల వెంకటేష్, పెంజర్ల గిరి, అప్పల నర్సింహ్మా, సీతారం, డి. మల్లయ్య, అక్బర్ పాష, నందమయ్య, ఎర్కల శ్రీను, నీరటి కుమార్, జి. కుమార్, మంగలి రాజు, బంటారం నర్సింలు, పులు సుమామిడి జంగయ్య తదితరులున్నారు.

### కాంట్రాక్ట్ ఏఎన్ఎంల సమ్మెకు కాంగ్రెస్ నాయకుల మద్దతు




ప్రభుత్వ ఆసుపత్రి ముందు కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు చేపట్టిన సమ్మె

**కొడంగల్, ఆగస్టు 16ప్రభాతవార్త** సమస్యల పరిష్కారం కోసం కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు చేపట్టిన నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. బుధవారం స్దానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట చేపట్టిన కాంట్రాక్ట్ ఏఎన్ఎంల సమ్మెలో యువజన కాంగ్రెస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు, కొడంగల్ పట్టణ అద్యక్షులు కొడంగల్ నయ్యూంలు పాల్గొని మాట్లాడారు. ఎన్నో సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్దతిన విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యూరైజ్ చేస్తు వారి న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాద్యక్షులు బుస్సచంద్రయ్యతో పాటు కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## శామీర్‌పేటలో రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**-మరో ముగ్గురికి తీవ్రగాయాలు**



శామీర్‌పేటలో రాజీవ్‌రహదారిన జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు దెబ్బతిన్న దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 16, ప్రభాతవార్త** శామీర్‌పేటలో రాజీవ్రహదారిన జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగ, మరో ముగ్గురికి తీవ్రగాయాలు అయినట్లు పోలీసులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం శామీర్‌పేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చేరువలో రాజీవ్ రహదారిన రోడ్డు ప్రమాదం జరిగింది. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం శామీర్‌పేట గ్రామపంచాయతీకి చెందిన ట్రాక్టర్ నీటిట్యాంకర్ డ్రైవర్ దండు కిష్టయ్య ట్యాంకర్‌లో నీటిని నింపుకుని గ్రామంలో సరఫరా చేయటానికి రాజీవ్‌రహదారి మీదుగ గ్రామంలోకి బయలు దేరినట్లు తెలిపారు. అయితే నగరంలోని అల్వాల్ ప్రాంతానికి చెందిన హోండా సిటీ కారు కరీంనగర్ వైపున నుంచి హైదరాబాద్ వైపునకు వెళుతూ ఆరోగ్యకేంద్రం ముందు రాజీవ్‌రహదారిన ఆ ట్రాక్టర్ (నీటి ట్యాంకర్)ను వెనక నుంచి ఆ కారు ఢీకొన్నట్లు తెలిపారు. దీంతో కారు డ్రైవర్ రాహుల్ పక్కన కూర్చుని ఉన్న సూర్య (30) ఈ ప్రమాదంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. కారు డ్రైవర్ రాహుల్‌కు, కారులో వెనకాల కూర్చున శ్రీకర్‌రెడ్డి, వరప్రసాద్‌లకు తీవ్రగాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. గాయాలకు గురైన వారికి హాస్పిటల్‌కు చికిత్సల నిమిత్తంగ తరలించినట్లు పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ మార్చురికి తరలించినట్లు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మూతపడ్డ కందుకూర్ మండల విద్యా వనరుల కేంద్రం

**-సమగ్ర శిక్ష అభియన్ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలంటూ డిమాండ్**



తాలం వేసి ఉన్న కందుకూర్ మండల విద్యా వనరుల కేంద్రం

**కందుకూర్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ సమగ్ర శిక్ష అభియన్ కాంట్రాక్టు ఉద్యోగులు చలో హైదరాబాద్-చల్లో ఎస్‌పిడి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా చేపాట్టారు. ఈ ధర్నాలో భాగంగా కందుకూర్ మండల విద్యా వనరుల కేంద్రం మూతపడింది. విద్యా శాఖలో వివిధ హోదాలో పని చేస్తున్న సమగ్ర శిక్ష అభియన్ కాంట్రాక్టు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి అందరిని రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా రెగ్యూలర్ చేసేవరకు టైం స్కేల్ వర్తింపజేసి, ఆరోగ్య భద్రత కార్డు కల్పించాలని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో కందుకూరు మండల సమగ్ర శిక్ష అభియన్ కాంట్రాక్టు ఉద్యోగులందరు పాల్గొన్నారు.

### నేడు పూడూరుకు ఎంపి రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే మహేష్‌రెడ్డిలు రాక

**పూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త :** ఈ నెల 16వతేదీ (నేడు) గురువారం రోజు చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డిలు వికారాబాద్ జిల్లా పూడూరు గ్రామంలో పర్యటిస్తున్నట్లు పిఎసిఎస్ మాజీ చైర్మన్, మండల బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పి. నర్సింహ్మారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపి సొంత నిధులతో పూడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న ఆరోగ్య చేవెళ్ల రథం కార్యక్రమాన్ని ఉదయం 9గంటలకు ప్రారంభిస్తారని వివరించారు. ఈ శిబిరంలో ఆరోగ్య సమస్యలను గుర్తించి ఉచిత సేవలు అందిస్తారన్నారు. ఇట్టి కార్యక్రమానికి మండలంలోని బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని, ఆరోగ్య రథం శిభిరాన్ని గ్రామ ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వేగవంతంగా గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక

**-వార్డులలో విచారణ చేపట్టిన మున్సిపల్ సిబ్బంది**



గృహలక్ష్మి దరఖాస్తు దారులను విచారిస్తున్న మున్సిపల్ సిబ్బంది

**తాండూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త :** గృహలక్ష్మి లబ్దిదారుల ఎంపిక పక్రియ వేగవంతంగా కొనసాగుతుంది. తాండూరు పట్టణంలో మున్సిపల్ సిబ్బంది వార్డులలో దరఖాస్తు దారుల ఎంపికపై విచారణ ముమ్మరం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇంటి నిర్మాణనికి ఖాళీ స్థలం ఉన్న అర్హులైన లబ్దిదారులకు గృహలక్ష్మి పథకం ద్వార రూ.3లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా తాండూరు మున్సిపల్ పరిధిలో 36 వార్డులకు సంబంధించి సుమారు 1195 మంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలో అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసేందుకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది వార్డులలో విచారణ ముమ్మరం చేశారు. దరఖాస్తు చేసుకున్న లబ్ది దారుల వివరాలపై ఆరాతీస్తున్నారు. ఇంటి నిర్మాణానికి స్థలం ఉందా.. లేదా అంటూ అధికారులు స్వయంగా పరిశీలించారు.

### కొడంగల్ మున్సిపాలిటీలో ...

**కొడంగల్, ఆగష్టు 16ప్రభాతవార్త :** కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలో ధరఖాస్తు చేసుకున్న గృహలక్ష్మీ పథకం ధరఖాస్తులను ఇంటింటి తిరిగి క్షేత్రస్దాయిలో పరిశీలిన చేపట్టారు. బుధవారం మున్సిపాలిటీ సిబ్బంది మున్సిపాలిటీ పరిధిలోని గృహలక్ష్మీ పథకానికి ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి పరిశీలించారు. మున్సిపల్ సిబ్బంది క్రాంతి, నాగరాజు, మహేష్, విజయ్‌కుమార్ తదితరులు లబ్దిదారులకు ఇళ్ళకు వెళ్ళి క్షేత్రస్దాయిలో పరిశీలన చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుత గృహలక్ష్మీ పథకం ధరఖాస్తులను క్షేత్రస్దాయిలో పరిశీలించి జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు పంపనున్నట్లు తెలిపారు.



మున్సిపాలిటి పరిధిలో గృహలక్ష్మీ పథకం ధరఖాస్తుల పరిశీలన

## అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని సర్పంచ్‌కు వినతి



అవుశాపూర్‌లో అంబేద్కర్ సంఘ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ సర్పంచ్ వై. కావేరికి వినతిపత్రం అందజేస్తున్న యూత్ సభ్యులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** మండలంలోని అవుశాపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘ భవన నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ వై. కావేరికి బుధవారం వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు చిలకమారి మహేశ్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులు సర్పంచ్‌ను పంచాయతీ కార్యాలయం వద్ద కలిని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సునీత, స్థానిక నాయకుడు వై. మశ్చేందర్ రెడ్డి, పి. సాయిలు, పి. జీవన్ సాకేత్, చంద్రయ్య, ముత్యాలు, దశరథ, ఉపేందర్ తదితరులున్నారు.

## క్రీడాకారులకు బహుమతులు అందజేత

**కొత్తూర్, ఆగస్టు 16. ప్రభాతవార్త :** కొత్తూర్ మున్సిపల్ కేంద్రంలో కొత్తూర్ వాలీబాల్ ప్రీమియర్ లీగ్ మొదటి సీజన్ నిర్వహించడం జరిగింది. ఈ లీగ్‌లో పలు జట్లు పాల్గొని మొదటి స్థానం కోసం క్రీడాకారులు ఉత్సాహంగా పోటీపడి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించినప్పటికి చివరకు విన్నర్‌గా ఇప్పల వెంకటేష్ జట్టు, రన్నర్‌గా శ్రీకాంత్ జట్టు నిలిచి ప్రేక్షకుల దృష్టిని ఆకట్టుకున్నారు. లీగ్లఓ బెస్ట్ ప్లేయర్ ట్రోఫీ గణేష్ దక్కించుకున్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ ప్లేయర్లు హసన్, తిమ్మాపురం నాగేష్, మంగలి శ్రీను, ఎం. బాల్‌రాజ్, రాఘవేందర్, బండి సాయి తదితరులు పాల్గొన్నారు. మొదటి బహుమతిగా మనీ ప్రైజ్ రూ. 5వేలు, రన్నర్ రూ. 3వేలు అందజేశారు.



క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం